


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 22-03-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 166 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## అభివృద్ధి ఫలాలు అందించా

- తెదేపాకు తిరుగులేని విజయం కట్టబెట్టండి
- మహిళలందరికీ స్మార్ట్‌ఫోన్లు ఇస్తాం
- గిరిజనుల ఆరోగ్యానికి ప్రాధాన్యం కల్పిస్తా
- ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



సాలూరు (విజయనగరం): వైకాపా అధినేత జగన్‌ను చూస్తే రాష్ట్రానికి వచ్చే పెట్టుబడిదారులు సైతం పారిపోతారని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఆయన గత చరిత్ర ప్రకారం వాటాలు అడుగుతారనే భయంతో ఏపీకి వచ్చేందుకు వారు భయపడతారన్నారు. రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. ఐదేళ్లుగా రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందించామని చెప్పారు. విజయనగరం జిల్లా సాలూరులోని బోసు బొమ్మ కూడలిలో చంద్రబాబు రోడ్ షో నిర్వహించారు. తమ పార్టీ తరపున లోక్‌సభ అభ్యర్థిగా కిషోర్ చంద్రదేవ్, అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి భంజ్‌దేవ్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాలపై సీఎం తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. టెక్నాలజీ ద్వారా అభివృద్ధిని తీసుకొచ్చామని చెప్పారు. రైతులకు అన్ని విధాలా సాయం చేస్తున్నామని.. ఈ ఎన్నికల్లో తెదేపాకు తిరుగులేని విజయం కట్టబెట్టాలని కోరారు. జగన్‌ను కుర్చీలో కూర్చోబెట్టి రాష్ట్రంపై పెత్తనం చేసేందుకు మోదీ, కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం మన ఆస్తులను తరువాయి 2లో..

## భాజపా లోక్‌సభ అభ్యర్థుల తొలి జాబితా విడుదల

దిల్లీ: లోక్‌సభ ఎన్నికలకు అభ్యర్థుల జాబితాను భాజపా విడుదల చేసింది. 184 మందితో తొలి జాబితాను ఆ పార్టీ సీనియర్ నేత, కేంద్ర మంత్రి జేపీ నడ్డా ప్రకటించారు. ప్రధాని మోదీ ఈసారి కూడా వారణాసి నుంచే పోటీ చేయనున్నారు. అద్వాణీకి ఈ జాబితాలో చోటు దక్కకపోగా.. గాంధీనగర్ స్థానం నుంచి భాజపా జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా పోటీ చేయనున్నారు. కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్ లఖ్‌నవూ, నితిన్ గడ్కరీ నాగ్‌పూర్.. కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ కంచుకోట అయిన అమేఠీ నుంచి స్మృతి ఇరానీ బరిలోకి దిగుతున్నారు. తెలంగాణకు చెందిన పార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి బండారు దత్తాత్రేయకు ఈ జాబితాలో చోటు దక్కలేదు. ఏపీలో రెండు స్థానాలకు మాత్రమే అభ్యర్థులను ప్రకటించారు. విశాఖ - పురందేశ్వరి, తరువాయి 2లో..

## సీఎం వ్యాఖ్యలు విచారకరం

- నాన్న హత్యకేసును తప్పుదారి పట్టిస్తున్నారు
- వివేకా కుమార్తె, అల్లుడు స్పష్టీకరణ
- దోషుల నిగ్గుతేల్చండి.. కఠిన శిక్ష వేయండి
- ఈసీ ద్వివేదికి హత్యోదంతంపై ఫిర్యాదు



అమరావతి: మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి దారుణ హత్యోదంతం నేపథ్యంలో ఆయన కుమార్తె సునీతా రెడ్డి, ఆమె భర్త రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి జీకే ద్వివేదిని కలిశారు. తన తండ్రి హత్య కేసును తప్పుదారి పట్టించే ప్రయత్నం జరుగుతోందని వారు ఫిర్యాదు చేశారు. సాక్షాత్తు తరువాయి 2లో..

## ఉత్తరంలో వైకాపా విజయం ఖాయం

### వేలాది మందితో పాదయాత్రగా వెళ్లి నామినేషన్ వేసిన కె కె రాజు



విశాఖ సిటీః వైసీపీ ఉత్తర నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కెకె రాజు గురువారం సీతమ్మధారలో తన నామినేషన్ దాఖలు చేశారు. ఉదయం 10 గంటల సమయంలో సీతమ్మధార బాలయ్య శాస్త్రి లేఔట్‌లో గల ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయం వద్దకు పెద్ద ఎత్తున చేరుకున్న వేలాది జన సమూహంతో పాదయాత్రగా బయలు దేరి సీతమ్మధారలో గల అభయ ఆంజనేయ స్వామీ తరువాత షిరిడీ సాయి బాబా ఆలయంలో గల దేవుళ్లను దర్శించుకుని మండల కార్యాలయంలో గల ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్‌ను కలిసి నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు పార్టీ కార్యాలయం వద్దకు చేరుకున్న ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ గురువారం నేను పార్టీ అభ్యర్థిగా పోటీ చేయుటకు అవకాశం కల్పించిన పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డికి, నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియోజకవర్గంలో తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేయుచున్న గంటా శ్రీనివాసరావు ఒక సారి ఎంపీగాను, 3 సార్లు ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చిన ప్రజలకు సరైన న్యాయం చేయక పోగా అక్కడ ఉన్న వనరులను అన్యాయంగా దోచుకుంటూ ఆ నియోజక వర్గంలో గెలిచే సత్తా లేక తరువాయి 2లో..

## ఏపీలో నామినేషన్ల జోరు

### పార్టీల హుషారు..!

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల కోలాహలం కొనసాగుతోంది. ఎన్నికల పోలింగ్‌కు గడువు సమీపిస్తుండటంతో గెలుపే లక్ష్యంగా ఆయా రాజకీయ పార్టీల నేతలు ప్రచారాస్త్రాలను సంధిస్తూ రాజకీయ వేడి మరింతగా పెంచుతున్నారు. ప్రధాన పార్టీల అధినేతలు సుడిగాలి పర్యటనలతో చుట్టేస్తున్నారు. మరోవైపు నామినేషన్ల పర్వం జోరందుకుంది. ఈ నెల 25తో నామినేషన్ల దాఖలుకు గడువు ముగుస్తుండటంతో ఆయా పార్టీల అభ్యర్థులు రిటర్నింగ్ అధికారులకు నామ పత్రాలను సమర్పిస్తున్నారు. భారీగా కార్యకర్తలు, అభిమానులతో ర్యాలీలుగా రిటర్నింగ్ అధికారి కార్యాలయాలకు వెళ్లి నామినేషన్లు వేసి వెళ్తుండటంతో సందడిగా మారింది. గురువారం నామినేషన్లు వేసిన వారిలో ముఖ్యమైన నేతలు..

కృష్ణా జిల్లా మైలవరం నియోజకవర్గంలో తరువాయి 2లో..

## మాకూ పోస్టల్ బ్యాలెట్ విధానం కావాలి

అమరావతి: ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే తమకు కూడా పోస్టల్ బ్యాలెట్ విధానాన్ని అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర ఎన్నికల అధికారి గోపాలకృష్ణ ద్వివేదికి ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్టింగ్ జర్నలిస్టుల అసోషియేషన్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సీఆర్డీయే కమిటీ సెక్రటరీ బీబీపీ విజయ్ చంద్రన్, ఏపీబీజేఏ రాష్ట్ర కన్వీనర్ బళ్ల రాధాకృష్ణ .. ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. హైదరాబాద్‌తో పాటు ఢిల్లీ ఇతర రాష్ట్రాల్లో పలు ఛానళ్లు, పత్రికల తరపున విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులు భారీ సంఖ్యలో ఉన్నారని లేఖలో పేర్కొన్నారు. సెలవులు రద్దు చేసిన కారణంగా వారందరూ పోలింగ్ రోజున స్వస్థలాల్లో ఓటు వేసేందుకు వీలు లేకుండా పోయిందని తెలిపారు. సెలవులకు అనుమతిలేని కారణంగా .. తమకు పోస్టల్ బ్యాలెట్ విధానాన్ని అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.



# ఘనంగా ప్రపంచ డౌన్ సింద్రోమ్ దినోత్సవం



మాట్లాడుతున్న యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి చిట్టియ్య

గొలుగొండ : భవితా కేంద్రంలో ప్రపంచ డౌన్ సింద్రోమ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం గొలుగొండ ప్రాథమికోన్నత పాఠశాలలో భవితా కేంద్రంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.చిట్టియ్య మాట్లాడుతూ వయస్సుకు తగినట్లుగా శరీర పెరుగుదల ఉన్నప్పటికీ మానసిక ఎదుగుదల లేని పిల్లలకు ప్రభుత్వం ఎన్నో ప్రయోజనాలు కల్పిస్తుందన్నారు. ఇలాంటి పిల్లలు జన్మించ డానికి అనేక కారణాలు ఉన్నాయన్నారు. 35 ఏళ్ల తర్వాత పిల్లలు పుట్టడం, చెడు అల వాట్లు, మేనరికాలు, గర్భందాల్చినప్పుడు ప్రమాదాలు జరిగినప్పుడు ఇలాంటి అనారోగ్యంతో బిడ్డ జన్మిస్తారన్నారు. దీంతో గర్భం దాల్చినప్పుడు తప్పనిసరిగా వైద్య సలహాలు పొందాలన్నారు.

ఈ కార్యక్రమంలో భవితా కేంద్రం ఉపాధ్యాయులు రమణి లక్ష్మణ్, గోవింద్, పాఠశాల ఉపాధ్యాయులు కెజియా, రామలక్ష్మి పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో నామినేషన్ దాఖలు చేసిన నలుగురు అభ్యర్థులు

### రిటర్నింగ్ అధికారి ఆర్. గోవిందరావు

నర్సీపట్నం : నర్సీపట్నం అసెంబ్లీ నియోజకవర్గానికి గురువారం నలుగురు అభ్యర్థులు నామినేషన్ పత్రాలను దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి ఆర్.గోవిందరావు తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున పెట్ల ఉమాశంకర్‌గణేష్ రెండు సెట్ల నామినేషన్లు వేయగా ఆయన సతీమణి పెట్ల కళావతి వైసిసి డమ్మీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. భారతీయ జనతా పార్టీ తరఫున గాదె శ్రీనివాసరావు, స్వతంత్ర అభ్యర్థిగా తవ్వా చిరంజీవిరావు నామినేషన్లు దాఖలు చేశారు. పెట్ల ఉమాశంకర్ గణేష్(46) తండ్రి సింహాచలం, శారదానగర్, నర్సీపట్నం రెండు సెట్ల నామినేషన్లను వైఎస్సార్ సిపి తరపున దాఖలు చేశారని, అదే పార్టీ డమ్మీ అభ్యర్థిగా పెట్ల కళావతి భర్త ఉమాశంకర్ గణేష్, శారదానగర్, నర్సీపట్నం వారు రెండు సెట్ల నామినేషన్లను, భారతీయ జనతా పార్టీ తరపున గొలుగొండ మండలం కె జగ్గంపేట గ్రామానికి చెందిన గాదె శ్రీనివాసరావు(43) తండ్రి అప్పల నాయుడు ఒక సెట్ నామినేషన్ సమర్పించారని తెలిపారు. నర్సీపట్నం వెలమవీధికి చెందిన తవ్వా చిరంజీవి రావు(60) తండ్రి రామారావు స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసి నట్లు తెలిపారు. ఇప్పటివరకు ఐదుగురు అభ్య ర్థులు 7 సెట్ల నామినేషన్లను దాఖలు చేశారని రిటర్నింగ్ అధికారి తెలియజేశారు.

## పుదుచ్చేరి కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా వైద్యలింగం

యానాం : పుదుచ్చేరి ఏకైక లోక్‌సభకు పుదుచ్చేరి కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా మాజీ సీఎం, శాసనసభ స్పీకర్ వైద్యలింగం కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించినట్లు పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు తెలిపారు. గురువారం మంత్రి మల్లాడి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఏప్రిల్ 18న పుదుచ్చేరిలో ఏడుసార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు సీఎంగా, రెండుసార్లు ప్రతిపక్ష నాయకుడిగా సేవలు అందించి ప్రస్తుత శాసనసభ స్పీకర్‌గా పనిచేస్తున్న వి.వైద్యలింగంను ఎంపిక చేశారన్నారు. డిఎంకె, సిపిఐ, సిపిఎం, ముస్లింలీగ్ పార్టీల మద్దతు, ప్రజా, ఉద్యోగ సంఘాల నిర్ణయంతో అభ్యర్థిని ప్రకటించారన్నారు. వైద్యలింగంకు కుల మతాలకు అతీతంగా ప్రజలు మద్దతు పలుకుతున్నారన్నారు. పుదుచ్చేరిలో అత్యధికులు దళితులు, మత్స్యకారులు, మైనార్టీలు, శెట్టి బలిజలు, మొగలియర్ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నాయన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. గెలిచిన తరువాత యానాం అభివృద్ధికి నిధులు ఇస్తే చాలని, ఎన్నికల సమయంలో ఓటర్లకు, ఇతర పార్టీల నాయకులు మందు, నగదు ఇచ్చి బిక్షగాళ్ళుగా తయారుచేయవద్దని హితవు పలికారు. లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి వైద్యలింగం విజయానికి అందరూ కృషి చేయాలన్నారు.

## అట్టహాసంగా పంచకర్ల నామినేషన్

యలమంచిలి రూరల్ : యలమంచిలి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేష్‌బాబు గురువారం నామినేషన్ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. స్థానిక టీడీపీ కార్యాలయం నుంచి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, ఆడారి ఆనంద్‌కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ లాలం భవానీ భాస్కర్, ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు తది తర నాయకులతో ఊరేగింపుగా వచ్చి తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో నాలుగు మండలాల నుంచి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నిక ఖర్చుల పర్యవేక్షక బృందం

విజయనగరం: ఎన్నిలలో అభ్యర్థుల ఖర్చులను పర్యవేక్షించేందుకు సయాయక ఖర్చుల పర్యవేక్షక బృందాన్ని నియమించారు. విజయనగరం పార్లమెంటరీనియోజక వర్గానికి విజయనగరం డిప్యూటీ కమిషనర్ ఎస్.సత్యనారాయణ (9182454559)ని నియమించారు. అసెంబ్లీ నియోజక వర్గాలకు బి.శ్రీధర్ (6309975669) ఏ.పి.ఓ డ్వామాను, నెల్లిమర్ల నుంచి ఆర్.ఎస్.జాన్ (9490066050) ఏఏఓ (జనరల్) ఆడిట్ అధికారి స్టేట్ ఆడిట్, విజయనగరం, కె.గంగరాజు (9705345713) ఏఏఓ (జెడ్పీ) ఆడిట్ అధికారి స్టేట్ ఆడిట్ చీపురుపల్లికి, డి.నారాయణ రావు(9100109163) డివిజనల్ కో-ఆపరేటివ్ అధికారిని ఎస్.కోటకు, కె.నరసింగరావు (9989773053) డిప్యూటి రిజిస్ట్రార్ (ఓఎస్‌డి) డిసిసిబి గజపతినగరం నియోజకవర్గానికి, కె.వి.రామకృష్ణ (9063299268) డిఏఓ(డబ్ల్యు) ఇ.ఇ. పి.ఆర్ పిఐయు డివిజన్‌ను సాలూరుకు, రమేష్‌చంద్ర బారిక (9949998359) అసిస్టెంట్ కమీషనర్ ను బొబ్బిలికి, బి.సుందర్ సురేష్ (9059301886) డిఏఓ ఇ.ఇ. పిఆర్ఐ డివిజన్ ను పార్వతీపురానికి, శ్రీనివాసకుమార్ (9515172663) ఏ.ఓ. పి.ఓ ఐటిడిఏ ను కురపాం నియోజక వర్గానికి నియమించారు.

## పి.యస్.రాజు వర్గం వైసీపీలో చేరిక



పరవాడ: పరవాడ మండలము తాణాం మాజీ సర్పంచ్ పైల పద్మ, ఎఫ్ సిఐ మెంబర్ పైలసన్యాశిరాజు, తెలుగు యువత అధ్యక్షులు గోర్లి తథితర్లు గురువారము వైసిపి పెందుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్ది అన్నంరెడ్డి అధీప్‌రాజ్ సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. ముందుగా పి.యస్ రాజ్ వర్గం కార్యకర్తలుతో బైక్ ర్యాలీనిర్వహించి వైసిపి కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరము వాళ్ళకి వైసిపి కండువాలును అదీప్ రాజ్ చేతులు మీదగా కప్పి పార్టీలోకి అహ్వానించారు. అనంతరము వైసివి ఎమ్మెల్యేఅభ్యర్ది అన్నంరెడ్డిఅదీప్ రాజ్ మాట్లడుతూ ప్రతి కార్యకర్త పార్టీ విజయము కోసము కష్టించి పనిచేయాలనీ అన్నారు. పి.యస్.రాజు వర్గం వైసీపీలోకి రావటము ఎంతో అనందకరమనీ అన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లిపార్లమెంటరీ సమన్వయకర్త శరగడం చినఅప్పలనాయుడు, జిల్లాఅదికార ప్రతినిది కోయ్యప్రసాద్ రెడ్డి,రాష్టసిఇసి సభ్యులు పైలశ్రీనువాసురావు,మండలపార్టి ప్రెసిడెంట్ సిరపురపుఅప్పలనాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కరామునాయుడు, యాభై ఐదోవవార్డు వైసిపిఅద్యక్షులు బట్టు సన్యాశిరావు మరియు మండలములోగలకార్యకర్తలు, నాయకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## ఉత్తరంలో వైకాపా విజయం ఖాయం

ప్రతిసారి కొత్త నియోజకవర్గానికి ఎత్తుకోని పోతుంటాడని, ఆ క్రమంలో ఇప్పుడు ఉత్తరంలో పోటీ చేస్తున్నారని ఇక్కడ గంటా పప్పులు ఉడకవని, ఇక్కడ ప్రజలు విద్యావంతులు, వివేకవంతులని, వారు చాలా బాగా ఆలోచించి ఓటు వేస్తారని కాబట్టి ఇక్కడ వైస్సార్ పార్టీ విజయం ఖాయమని , నేను గెలిచి గంటా రాజకీయ జీవితానికి చరమ గీతం పాడుతానని ఉద్ఘాటించారు. పార్టీ అధినేత జగనన్న ప్రవేశ పెట్టనున్న నవరత్నాలు పథకాల ద్వారా అందరికి లబ్ది చేకూరుతుందని నియోజకవర్గలో ప్రజలందరూ ఆలోచించి ఈ ఎన్నికల్లో సీలింగ్ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి కొయ్య ప్రసాద్ రెడ్డి, పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు కె.సత్యనారాయణ, పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి ఎం వి వి సత్యనారాయణ, ఉత్తర నియోజకవర్గ పరిశీలకులు పక్కి దివాకర్, చొక్కాకుల వెంకటరావు, సనపల చంద్రమౌళి, సత్తి రామకృష్ణ రెడ్డి, నియోజకవర్గలో గల వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, పెద్ద ఎత్తున యువకులు, కార్యకర్తలు, మహిళలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## సీఎం వ్యాఖ్యలు విచారకరం

ముఖ్యమంత్రే విచారణను తప్పుదారిపట్టించే విధంగా వాఖ్యానించారంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. సీఎం చేస్తోన్న వ్యాఖ్యలు విచారణాధికారులను ప్రభావితం చేసేలా ఉన్నాయని వారు వివరించారు. వివేకా హత్య కేసును నిష్పాక్షికంగా విచారించి అసలు దోషులకు శిక్షపడేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. సిట్ విచారణ పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. త్వరలో కేంద్ర ఎన్నికల సంఘానికి సైతం ఫిర్యాదు చేస్తామని వెల్లడించారు. తన తండ్రి హత్యపై పలువురు నేతలు చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన పేపర్ క్లిప్పింగ్‌లను ద్వివేదికి సమర్పించారు.

## ఏపీలో నామినేషన్ల జోరు

తెదేపా అభ్యర్థి, మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, వైకాపా అభ్యర్థి వసంత కృష్ణప్రసాద్ ఒకేరోజు నామినేషన్ దాఖలు చేశారు. అరగంట వ్యవధిలోనే ఇద్దరూ నామినేషన్లు వేయడంతో కొంత ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. ఇరుపార్టీల నుంచి కార్యకర్తలు రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి భారీగా తరలివచ్చారు. దీంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు.

విశాఖ లోక్‌సభ స్థానానికి తెదేపా అభ్యర్థి శ్రీభరత్ గురువారం నామినేషన్ వేశారు. తన కుటుంబ సభ్యులతో మాత్రమే వచ్చి రిటర్నింగ్ అధికారి భాస్కర్‌కు తన నామ పత్రాన్ని సమర్పించారు.

మచిలీపట్నం శాసనసభ స్థానానికి తెదేపా అభ్యర్థిగా మంత్రి కొల్లు రవీంద్ర నామినేషన్ వేశారు. కలెక్టర్ కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. రవీంద్ర పేరిట 2 సెట్లు, ఆయన సతీమణి నీలిమ పేరిట ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు.

గుంటూరు జిల్లా చిలకలూరిపేట తెదేపా అభ్యర్థిగా మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు నామినేషన్ దాఖలు చేశారు. కార్యకర్తలతో కలిసి ర్యాలీగా చిలకలూరిపేట తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన ఆయన రిటర్నింగ్ అధికారికి నాలుగు సెట్ల నామ పత్రాలను అందజేశారు.

కడప లోక్‌సభ స్థానం నుంచి వైకాపా అభ్యర్థి, మాజీ ఎంపీ వై.ఎస్.అవినాశ్ రెడ్డి గురువారం నామినేషన్ వేశారు. జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి హరికిరణ్‌కు రెండు సెట్ల నామినేషన్లను అందజేశారు.

రాజమహేంద్రవరం గ్రామీణ ఎమ్మెల్యే, తెదేపా అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఊరేగింపుగా బయలుదేరి నామినేషన్ ధాఖలు చేశారు. పెద్ద సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. నగరంలోని బుచ్చయ్య చౌదరి ఇంటి వద్ద నుంచి ర్యాలీగా బయలుదేరి బొమ్మూరులోని గ్రామీణ మండలం తహసీల్దారు కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామ పత్రాలు అందజేశారు.

## అభివృద్ధి ఫలాలు అందించా

అనుభవిస్తూ ఏపీపై అజమాయిషీ చేయాలని చూస్తోందన్నారు. కేసీఆర్ తనకు రిటర్న్‌గిఫ్ట్ ఇస్తామంటున్నారని, అందుకోసమే కోడికత్తి పార్టీతో జతకడుతున్నారని ఆరోపించారు. తనకు కేసీఆర్ ఇచ్చే రిటర్న్ గిఫ్ట్ జగన్‌కు ఇచ్చే రూ.వెయ్యి కోట్లేనన్నారు. ఆ డబ్బును ఖర్చుచేసి ఒక్కో ఓటుకు రూ.5వేలు ఇచ్చి రాష్ట్రాన్ని నాశనం చేస్తారని సీఎం ధ్వజమెత్తారు. ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

వైకాపాను గెలిపిస్తే వీధికో రౌడీ తయారవుతాడు!

జగన్ జీవితమంతా నేరాలమయం. వైకాపాను గెలిపిస్తే వీధికో రౌడీ తయారవుతాడు. ఇలాంటి వాళ్ళు అధికారంలోకి వస్తే మనం సరిగ్గా నిద్ర పోగలమా. నా జీవితంలో నాపై ఒక్క కేసు కూడా లేదు. ఈ రాష్ట్రం తెలంగాణ, గుజరాత్ కంటే మించి అభివృద్ధి చేసే బాధ్యత నాది. వైకాపా అధికారంలోకొస్తే మన భవిష్యత్తు శాశ్వతంగా అంధకారం అవుతుంది. జగన్‌కు పరిపాలన తెలుసా? రాజకీయం తెలుసా? ఏమీ తెలియని నేరాలు చేసిన వ్యక్తి ఆయన. మళ్లీ ఎప్పుడు జైలుకు పోతారో తెలియని వ్యక్తి నాకో అవకాశం ఇవ్వండి అంటున్నారు. ఇదే జరిగితే రాష్ట్రాన్ని తెలంగాణకు అమ్మేస్తారు. కేసీఆర్ మనపై కక్ష కట్టి ఈ రాష్ట్రాన్ని అతలాకుతలం చేయాలనుకుంటున్నారు. అణగ దొక్కాలనుకుంటున్నారు. ఒక్క ఓటు కూడా జగన్‌కు పడకూడదు. ఇక పవన్ కల్యాణ్ ఈ మధ్య మాట్లాడడమే మానేశారు అని అన్నారు.

మహిళలందరికీ స్మార్ట్‌ఫోన్లు,,

ఈ ఐదేళ్లు మీకు అన్ని పనులూ చేసి పెట్టి, అందరికీ అందుబాటులో ఉన్నాను. ఓటు హక్కు అడిగే హక్కు తెదేపాకు మాత్రమే ఉంది. నేను టెక్నాలజీకి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాను. ప్రతి ఒక్కరి వద్దా స్మార్ట్‌ఫోన్ ఉంటే అన్ని పనులు చేసుకోవచ్చు. ఆడబిడ్డలందరికీ త్వరలో స్మార్ట్‌ఫోన్లు ఇస్తా. ఒక్క ఫోన్ ఉంటే ప్రపంచమంతా చేతిలో ఇమిడిపోతుంది. ఇక్కడి యువత ఉత్సాహంగా కనిపిస్తున్నారు అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

గిరిజనుల ఆరోగ్యానికి ప్రాధాన్యం..

బిడ్డ పుట్టినప్పటి నుంచి చనిపోయే వరకూ అండగా ఉండేలా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. మిగులు బడ్జెట్ ఉన్న ఇతర రాష్ట్రాల్లో కూడా ఈ సదుపాయాలు లేవు. మీ పక్కనే ఉన్న ఒడిశాలో కూడా లేవు. గిరిజనుల ఆరోగ్యానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నాం. గిరిజనులకు న్యాయం చేసిన పార్టీ తెదేపానే. అడవుల్లో ఉండే వారి ఆరోగ్యం, పిల్లలకు విద్య పూర్తిగా నా బాధ్యతే. ఈ ఐదేళ్లలో నేను ఎప్పుడైనా సెలవు తీసుకున్నానా? కేవలం మీ కోసమే పని చేశా అని చంద్రబాబు అన్నారు.

## భాజపా లోక్‌సభ అభ్యర్థుల తొలి జాబితా విడుదల

నరసరావుపేట - కన్నా లక్ష్మీనారాయణ, మల్కాజ్‌గిరి - రామచంద్రరావు, సికింద్రాబాద్ - కిషన్ రెడ్డి, మహబూబ్‌నగర్ - డీకే అరుణ, నాగర్‌కర్నూలు - బంగారు శ్రుతి, కరీంనగర్ - బండి సంజయ్, నిజామాబాద్ - డి. అరవింద్, నల్గొండ - గార్లపాటి జితేంద్రకుమార్, భువనగిరి - పీవీ శ్యామ్‌సుందర్ రావు, వరంగల్ - చింతా సాంబమూర్తి, మహబూబాబాద్ - హుస్సేన్‌నాయక్ స్థానాలనుంచి పోటీకి సిద్ధమౌతున్నారు.

# అభ్యర్థులు నామినేషన్లు దాఖలు







తాళ్ళరేవు : ముమ్మిడివరం నియోజకవర్గానికి జరగనున్న ఎన్నికలలో ముగ్గురు అ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. గురువారం ముమ్మిడివరం తహశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి శేషురెడ్డికి వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థి పొన్నాడ గణేష్‌కుమార్, స్వతంత్ర్య అభ్యర్థిగా పొన్నాడ నీరాజులు నామినేషన్లు దాఖలు చేశారు. నియోజకవర్గంలో వివిధ ప్రాంతాలనుండి వేలాదిమంది నాయకులు భారీ ప్రదర్శనతో వచ్చి నామినేషన్లు దాఖలు చేశారు. సిటింగ్ ఎమ్మెల్యే టీడీపీ అభ్యర్థి దాట్ల సుబ్బరాజు, 1.45 నిముషాలకు ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో భారీ ఊరేగింపులో వచ్చి నామినేషన్ వేశారు. గట్టి పోలీసు భద్రత మధ్య హోరాహోరీగా బల ప్రదర్ధన నిర్వహించి వైఎస్ఆర్, టీడీపీలు పోటీ పడ్డాయి.

# వైసీపీ ప్రభంజనంలో టీడీపీ కొట్టుకుపోతుంది : అథీప్‌రాజ్

## గొటివాడ గ్రామంలో వైసీపీలోకి వందలాది మంది చేరిక

సబ్బవరం : వైసీపీ ప్రభంజనంలో టిడిపి కొట్టుకు పోతుందని గొటివాడ గ్రామంలో అథీప్‌రాజ్ పేర్కొన్నారు. మండలంలోని గొటివాడ గ్రామంలో గురువారం జరిగిన సమావేశంలో సాలాపు వెంకటేశ్వరరావు నాయకత్వాన వందలాది మంది వైసిపిలో చేరారు. వారిని పెందుర్తి వైసిపి అసెంబ్లీ అభ్యర్థి అథీప్‌రాజ్ సాదరంగా ఆహ్వానించొ=వైసిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అన్నంరెడ్డి అథీప్‌రాజ్ మాట్లాడుతూ గత మూడు రోజులుగా ప్రతిగ్రామం నుండి టిడిపి కార్యకర్తలు వందలాదిగా వైసిపిలోకి చేరుతున్నారని పార్టీ ఇంకా బలోపేతం కావాలని కోరారు.ఇలాగే ప్రభంజనం కొనసాగితే టిడిపి ఎన్నికల్లో కొట్టుకుపోతుందని అన్నారు.శరగడం చిన అప్పలనాయుడు మాట్లాడుతూ యువకుడైన జగన్‌మోహన్‌రెడ్డి పథకాలను ఆకర్షించి వైసిపిలో చేరానన్నారు. ఆనాడు రాజశేఖర్‌రెడ్డి రాష్ట్ర ప్రజల గుండెల్లో నిలిచిపోయారని అన్నారు.మళ్లీ రాజన్నరాజ్యం రావాలంటే జగన్‌ను ముఖ్యమంత్రి చేయాలన్నారు. రాజకీయాలకు రిటైర్‌మెంట్ లేదా, ముసలి వారే పరిపాలించాలా అని ఎదురు ప్రశ్న వేసారు.రాష్ట్రాన్ని యువకులు పరిపాలించరా అన్నారు. టిడిపి వారు అవినీతి సామ్రాజ్యాన్ని స్థాపించి రాష్ట్రాన్ని దోచుకుం టున్నారన్నారు. సాలాపు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ యువకులకు అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు.ముసలివాళ్లు రాజకీయాలు చేస్తే తప్పు లేదు గానీ యువకులు చేస్తే తప్పేమిటని అన్నారు. అందుకే పెందుర్తి నియోజకవర్గంలో యువకుడైన అన్నంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొటాన రాము, వనం



అచ్చెంనాయుడు, శరగడం చినఅప్పలనాయుడు, తుంపాల అప్పారావు, ఇరోతి అప్పలనాయుడు, సబ్బవరపు నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ టీడీపీ అధికారంలోకి రావాలి

## యరకన్నపాలెంలో అయ్యన్న ప్రచారం



నర్సీపట్నంః రాష్ట్రంలో మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని నర్సీపట్నం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి, మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. గురువారం నర్సీపట్నం మండలంలోని యరకన్నపాలెం, అమలాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సైకిల్ గుర్తుకు ఓటేసి టీడీపీ గెలిపించుకోవాలని ఓటర్లను కోరారు. రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతున్న చంద్రబాబును, నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతున్న తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సుకల రమణమ్మ, మండల పార్టీ అధ్యక్షులు లాలం శ్రీరంగస్వామి, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 14వ వార్డులో 100 మంది మహిళలు చేరిక



విశాఖపట్నం: విశాఖ ఉత్తర నియోజకవర్గం 14 వార్డు క్రాంతి నగర్‌లో రజక సంఘాలు మరియు డ్వాక్రా మహిళా సంఘాలు ఆత్మీయ సమావేశం విశాఖ జిల్లా రజక సంఘాల అధ్యక్షుడు స్వరూప్ ఆధ్వర్యంలో జరిగింది. తరువాత 100 మంది మహిళలు వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు మరియు ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు పక్కి దివాకర్, 14 వార్డు అధ్యక్షురాలు జి.వి. రమణి, నిర్మలా, శాంతి, నూకరాజు, వి.ర. రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుకకొండ సత్యనారాయణస్వామి టెంపుల్ రోడ్ పనులను వేగవంతం చేయండి

- మ్యూరల్ పెయింటింగ్స్, కెర్బ్‌వాల్స్ పరిశీలన
- పర్యటనలో పాల్గొన్న ఇంజనీరింగ్ బృందం
- జివిఎంసి కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం: ఇసుకకొండ సత్యనారాయణ స్వామి టెంపుల్ రోడ్ పనులను వేగవంతం చేయాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు.

టెంపుల్ రోడ్ పనులను గురువారం ఆయన పరిశీలించారు. వైట్‌వాష్, మ్యూరల్ పెయింటింగ్స్, కెర్బ్‌వాల్స్‌లను వేగవంతం చేసి సత్వరం పూర్తి చేయాలని ఆదేశించారు.

యస్.ఇ ప్రసాదరాజు, ఇఇ గణేష్‌కుమార్, కాంట్రాక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## తూర్పులో వైఎస్‌ఆర్‌సీపీ జెండా ఎగరేస్తాం



ఈసారి ఎలాగైనా తూర్పులో వైఎస్‌ఆర్సిపి జెండా ఎగరవేయడం ఖాయమని విశాఖ తూర్పు వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అక్కరమాని విజయనిర్మల, సీనియర్ నాయకులు మరియు తూర్పు నియోజకవర్గ కింగ్ మేకర్ వంశీకృష్ణ శ్రీనివాస్, తూర్పు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు మూర్తి కలిసి ఎన్నికలకు గురించి చర్చించడం జరిగింది.

## వివాదాస్పద స్థలం, బిల్డింగ్‌ప్లాన్‌కు విరుద్ధంగా ఉంటే చర్యలు తీసుకోవాలి

- వుడా నగర్, వీరాంజనేయ రెస్టారెంట్ ఖాళీ స్థలాల పరిశీలన
- సెట్ బ్యాక్ లేకుంటే చర్యలు తీసుకోవాలి
- నోవాస్ అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్ వాసుల సమస్యలపై వినతి పత్రం
- జివిఎంసి కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం: వివాదస్పద స్థలం, బిల్డింగ్ ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మాణాలుంటే తగు చర్యలు తీసుకోవాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్రపర్యటన సందర్భంగా 5వ జోన్ 52, 58 వార్డులలో పర్యటించారు. సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణాలు, పట్టణ ప్రణాళికా నిబంధనలకు విరుద్ధంగా చేపడితే తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. తోలుత నోవాస్ అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్ వాసులు సమస్యలపై వినతి పత్రం సమర్పించి సమస్యలు పరిష్కరించాలని కోరగా పరిశీలించి పరిష్కరించనున్నట్లు తెలిపారు. పందుల సమస్య, డంపిమగ్ యార్డు సమస్యలు పరిష్కరించాలని కోరారు. అపార్ట్‌మెంట్ వాసుల సమస్యలను దశలవారీగా పరిశీలించి పరిష్కరించనున్నట్లు పేర్కొన్నారు.

పర్యటనలో 5వ జోన్ జోనల్ కమిషనర్ శ్రీధర్, సిసిపి విద్యుల్లత, ఏసిపి వెంకటేశ్వరరావు, యస్.ఇ రాజారావు, వేణుగోపాల్, ఏ.యం.ఓ.హెచ్ డా.ధవళ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ నారాయణకు ప్రతిష్టాత్మక ఫెలోషిప్



దాబాగార్డెన్స్: సెవెన్ హిల్స్ హాస్పటల్లో న్యూరాలజీ విభాగంలో సీనియర్ వైద్యునిగా పనిచేస్తున్న డాక్టర్. ఆర్. వి. నారాయణకు ప్రతిష్టాత్మకమైన ఫెలో ఆఫ్ అమెరికన్ అకాడమీ ఆఫ్ న్యూరాలజీ ఫెలోషిప్ వరించింది. ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బంది గురువారం డాక్టర్ నారాయణను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్. కె.వి. లు మాట్లాడుతూ న్యూరాలజీ విభాగంలో నారాయణ ఎన్నో విశిష్టమైన పరిశోధన పత్రాలను జాతీయ అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌లలో ప్రవేశపెట్టారన్నారు. న్యూరాలజీ జర్నల్ ఆఫ్ నేషనల్ అండ్ ఇంటర్నేషనల్లో ఎన్నో పరిశోధన పత్రాలను ప్రచురించారన్నారు. సన్మాన కార్యక్రమం లో హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. ఎం. దినకర్ మాట్లాడుతూ నారాయణ ఎంతో పేరు ప్రఖ్యాతులు గల వైద్యుడు అని కొనియాడారు. కొందరు హాస్పటల్ సీనియర్ వైద్యులు మాట్లాడుతూ ఫెల్లో ఆఫ్ అమెరికన్ అకాడమీ ఆఫ్ న్యూరాలజీ ఫెలోషిప్ ను అందుకున్న వారిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి డాక్టర్. నారాయణ ప్రథముడు అని కొనియాడారు. ఇటువంటి గొప్ప వైద్యుడు తమ సెవెన్ హిల్స్ హాస్పిటల్లో సేవలందించడం తమకు గర్వకారణమని పేర్కొన్నారు. సన్మాన గ్రహీత డాక్టర్. ఆర్. వి. నారాయణ మాట్లాడుతూ తాను డాక్టర్. కె. వి.లు వద్ద ఎన్నో మెళుకువలను నేర్చుకున్నానని పేర్కొన్నారు.

తాను చాలా మెడికల్ బోర్డులకు మెంబెర్ గా ఉన్నానని తెలిపారు. ఈ ఫెలోషిప్ రావడం తనకు ఎంతో ఆనందంగా ఉందని, తన పరిశోధనను న్యూరాలజీ విభాగంలో మరింత పదును పెడతానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొని డాక్టర్. నారాయణను పుష్పగుచ్ఛాలతో అభినందించారు.

## కునుకూరులో తాగునీటికి ఇబ్బందులు

కొయ్యూరు: బూదరాళ్ల శివారు కునుకూరు గ్రామంలో తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామం రెండు వీధులుగా ఏర్పడటంతో ఇటీవల పివిటిజి వీధిలో తాగునీటి పథకాన్ని నిర్మించారు. భగతవీధిలో తాగునీటికి వసతి కల్పన లేకపోవడంతో సుమారు 50 ఇళ్లలో జీవనం సాగిస్తున్న సుమారు 120 మందికి పైబడిన జనాభా కిలో మీటరు దూరంలో ఉన్న కొండవాగు ప్రవాహంలో ఊటనీటిపై ఆధారపడుతున్నారు. ప్రస్తుతం ఎండ తీవ్రత పెరగడంతో ఊటనీరు లభ్యం కావడం లేదు. దీంతో ఈ వీధి వాసులు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. పివిటిజి వీధిలో ఏర్పాటు చేసిన పథకం నుంచి అదనంగా పైపులైను ఏర్పాటు చేసి ఇక్కట్లు తొలగించేలన్నారు.






## గిరిజనుల సమస్యలపై అధ్యయనం చేసిన సంస్థ



విశాఖపట్నం :యూత్ ఆన్ మిషన్ స్వచ్ఛంధ సంస్థ బృందం అరకు వేలీ, అనంతగిరి మండలాలలోని పలు గ్రామాల్లో సర్వే నిర్వహించింది.

విశాఖ జిల్లాకు వచ్చిన ఈ బృందానికి ట్రస్ట్ ఫౌండర్ ప్రణీతి మనోజ్ఞ నేతృత్వం వహించారు. వారం రోజుల పాటు సాగిన ఈ సర్వేలో గిరిజనుల జీవన పరిస్థితులను తెలుసుకునే ప్రయత్నం చేశారు.. ఈ సర్వేలో ప్రధానంగా గిరిజన గ్రామాల్లో గిరిజన కుటుంబ సభ్యులందరి గురించి తెలుసుకోవడంతో పాటు గిరిజనుల రోజువారీ వ్యాపకాలు, వారు సాగుచేసుకుంటున్న భూములు, పోడు వ్యవసాయం గురించి అధ్యయనం చేశారు.గత 12 నెలల కాలంలో వారి పంటల దిగుబడులు వివరాలతో పాటు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా వారికి అందుతున్న సరుకులు, దాని తీరు, మధ్యాహ్న భోజనం, ఇతర సంస్థలు అందిస్తున్న ఆహారం, వివరాలను కూలంకషంగా సేకరించారు.

స్థానికంగా వున్నా సమస్యలను సేకరించి వాటి పరిష్కారానికి మరిన్ని స్వచ్ఛంద సంస్థలతో కలిసి పని చేయాలనీ నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో కటిక గ్రామ కార్యదర్శి మోహన్,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## హోలీ వేడుకల్లో ఉల్లాసంగా ఎం.వి.వి



డాబాగార్డెన్స్: ఒకవైపు ఎన్నికల నామినేషన్ల ఘట్టం, మరొకవైపు రంగు రంగుల హోలీ వేడుకలు నగరంలో జోష్‌ని పెంచింది. విశాఖ పార్లమెంటరీ వై ఎస్ ఆర్ సి పి ఎంపీ అభ్యర్థి ఎం.వి.వి. సత్యనారాయణ హోలీ వేడుకల్లో సరదాగా గడిపారు. గురువారం ఎంవిపి పార్టీ ఆఫీస్‌లో జరిగిన హోలీ వేడుకల్లో ఆయన కార్యకర్తలకు, ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ రంగుల పండగ అందరి జీవితాలలోను రంగులమయం చేసి ఆనందాలతో నింపాలి అంటూ ఆకాంక్షించారు. పలువురు కార్యకర్తలు, పార్టీ ఆఫీస్ కు చేరుకొని సత్యనారాయణతో ఉల్లాసంగా హోలీ పండుగను జరుపుకున్నారు.

## చర్చిలో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టాలి



డాబాగార్డెన్స్: విశాఖ వన్ టౌన్, రుద్ర వారి వీధిలో ఉన్న ఆంధ్ర బాప్టిస్ట్ చర్చిలో జరిగిన అవినీతి, అక్రమాలపై సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు చేపట్టి న్యాయం చేయాలంటూ చర్చి సభ్యుడు పులవర్తి రాజు కోరారు. గురువారం వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాజు మాట్లాడుతూ తమ చర్చిలో ఎంతో పురాతనమైన సుమారు 90 లక్షల విలువగల గంట కూడా మాయమైనట్టు పేర్కొన్నారు. చర్చికి సంబంధించిన సుమారు మూడు కోట్ల యాభై లక్షల రూపాయలు అవినీతి జరిగిందని ఆయన ఆరోపించారు. దేవుని సన్నిధిలో ఇటువంటి కార్యకలాపాలు చేయడం ఎంత వరకు సమంజసం అని ఆయన అన్నారు. తమ చర్చిలో జరిగిన అవినీతి, అక్రమాలపై త్వరితగతిన న్యాయం చేయాలని ఆయన కోరారు. చర్చిలో అవినీతి, అక్రమాలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు.

## 23 నుంచి గ్రహణ మొర్రి బాధితులకు ఉచిత శస్త్ర చికిత్స

**హరితస ఫౌండేషన్ కార్యదర్శి రామకృష్ణ**

నాతవరం: గ్రహణ మొర్రి బాధితులకు అంతర్జాతీయ సేవా సంస్థ ఆపరేషన్ స్మైల్‌తో కలిసి విజయవాడలో ఉచిత శస్త్ర చికిత్సలు నిర్వహించన్నుట్టు హరితస ఫౌండేషన్ కార్యదర్శి రామకృష్ణ తెలిపారు.

గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 23 నుంచి 31వతేదీ వరకు ఈ శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామన్నారు.

బాధితులు మరిన్ని వివరాలకు 9248547597 నంబరులో సంప్రదించాల్సిందిగా కోరారు.

## గవిరెడ్డి నామినేషన్‌కు తరలిన టీడీపీ కార్యకర్తలు



దేవరాపల్లి : మాడుగుల నియోజకవర్గం అసెంబ్లీ తెలుగు దేశం పార్టీ అభ్యర్థిగా గవిరెడ్డి రామానాయుడు గురువారం నామినేషన్ వేసిన సందర్భంగా ఆయనకు మద్దతుగా జడ్పీటీసీ గాలి వరలక్ష్మి అధ్వర్యంలో దేవరాపల్లి భారీగా తరలివెళ్లిన కార్యకర్తలు ,అభిమానులు. ఈ కార్యక్రమంలో గాలి రవికుమార్, వై. కరుణాకరరావు, అల్లు అబద్ధం, గుల్లిపల్లి అర్జనరావు , జి .సత్య రాజు , దుక్క సత్తి బాబు, కె .రామరావు తదితరులు పాల్గొన్నారు .

## ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లలో అధికారులు




నర్సీపట్నం: ఈ నెల 22వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. నర్సీపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగే ఈ ఎన్నికలకు కలర్ వెబ్ కెమెరాను ఏర్పాటు చేశారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. ఈ పోలింగ్ కేంద్రంలో 460 మంది ఓటర్లు ఉన్నారు.

***రావికమతంలో..***

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌ను ఎస్సై రామకృష్ణ పరిశీలించారు. రావికమతం హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన 92వ నెంబరు పోలింగ్ బూత్‌లో 53 మంది ఉపాధ్యాయులు ఓటు వేయనున్నారు. ఈ మేరకు ఎస్సై కేంద్రంలో సౌకర్యాలు ఉన్నదీ, లేనిది ఆరా తీశారు. ఆయనతో పాటు రావికమతం వీఆర్వో నాగరాజు సిబ్బంది పాల్గొన్నారు.

## సంపద తయారీశాలలపై కార్యదర్శులకు శిక్షణ

రోలుగుంట: చెత్తతో సంపద తయారీ శాలల నిర్వహణపై మండలంలో గల ఆయా పంచాయతీల కార్యదర్శులకు జిల్లా రిసోర్సు పర్సన్ చిన్నంనాయుడు శిక్షణ ఇచ్చారు. దీనిలో భాగంగా సంపద తయారీశాలలో రోజువారీ నిర్వహణ విధులు, తడి చెత్త, పొడి చెత్త ఎలా వేరు చేయాలి. మహిళలకు పంపిణీ చేసిన రెడ్, గ్రీన్ చెత్త టబ్‌లు ఎలా వినియోగించాలో వివరిస్తూ శిక్షణ ఇచ్చారు. హరిత రాయబారి విధులపై సూచనలు అందజేశారు.

## పట్టణంలో హైమాస్ట్ వెలుగులు

యలమంచిలి రూరల్: యలమంచిలి పట్టణ ప్రజల సౌకర్యార్థం హైమాస్ట్ విద్యుత్ లైట్లను ఏర్పాటు చేశారు. ఆరు నెలల కింద దిమిలి రోడ్డు జంక్షన్‌తో పాటు ఆర్టీసి బస్టాండ్ జంక్షన్, యర్రవరం రోడ్డు జంక్షన్ తదితర ప్రాంతాల్లో హైమాస్ట్ విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. ఎట్టకేలకు విద్యుత్ వెలుగులు సంతరించుకున్నాయి. ఈ లైట్లు ఏర్పాటు చేయడం పట్ల స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ఇంటర్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

విశాఖపట్నం: జిల్లాలోని 11 ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ బాలయోగి గురుకుల కళాశాలలలో 2019-20 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ లో ఎంపిసి, బైపిసి, ఎంఇసి, సిఇసి గ్రూపులలో ప్రవేశం కొరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. జిల్లాలో గల 11 కళాశాలలలో, సబ్బవరం బాలుర కళాశాలయందు ఎంఇసి, సిఇసి సీట్ల కొరకు, మిగిలిన 10 కళాశాలల లో (3 కళాశాలలు దేవరాపల్లి, గొలుగొండ, శ్రీకృష్ణాపురం బాలురకు, మిగిలిన 7 కళాశాలలు నక్కపల్లి, మేఘాద్రిగెడ్డ, కోనాం, నర్సీపట్నం, తాళ్ళపాలెం, కొక్కిరాపల్లి, మధురవాడ బాలికలకు) ఎంపిసి (440), బైపిసి (440) సీట్ల కొరకు 10 వ తరగతి మార్చి-2019 పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులు మాత్రమే అర్హులు. విశాఖపట్నం జిల్లా కు చెందిన విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి, తెలుగు మీడియం విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. వయోపరిమితి 31.08.2019 నాటికి 17 సంవత్సరాలు మించకూడదు. తల్లిదండ్రుల సంవత్సరాదాయం రూ.లక్ష కు మించరాదు. పైన తెల్పిన అన్ని గ్రూపులు ఇంగ్లీషు మీడియం లో మాత్రమే బోధించడం జరుగుతుంది. అర్హత గల అభ్యర్థులు వెబ్ సైట్ www.jnanabhumi.ap.gov.in లో ఆన్ లైన్ ద్వారా తేది:26.03.2019 సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.

దరఖాస్తులో విద్యార్థులు ఎంపిక చేసుకున్న పరీక్షా కేంద్రాలలో తేది:04.04.2019 న ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుంది. అనుభవజ్ఞులచే బోధన మరియు నాణ్యమైన విద్యతో పాటు అన్ని సౌకర్యములు ప్రభుత్వంచే ఉచితముగా విద్యార్థులందరికీ కల్పించబడునని ఇందుమూలముగా తెలియ జేయడమైనది. ఈ అవకాశాన్ని ఎస్సీ, ఎస్టీ మరియు బీసీ విద్యార్థులందరూ వినియోగించు కొనవలసిందిగా కోరడమైనది. దరఖాస్తుకు సంబంధించిన ఇతర వివరాలకోసం వెబ్ సైట్ www.jnanabhumi.ap.gov.in ను దర్శించగలరు. జిల్లా హె లైన్ నెం. 0891-2799641.

విజయభాను

## సంపాదకీయం

### పార్టీల మార్పిడి

రాజకీయవాదులు ఒక పార్టీ నుంచి మరొక పార్టీలో మారటం సర్వసాధారణంగా స్వప్రయోజనాల కోసం జరుగుతుంటుంది. ఆయా పార్టీలకు ఉండే మౌలిక సిద్ధాంతాలను బట్టి మారటం ఒకటైతే, సిద్ధాంతాల లో ఎక్కువ తేడాలు లేకున్నా పరిపాలన తీరును చూసి మారటం ఇంకొకటి అయితే, ఇటువంటివి ఏమీ లేకున్నా కృత్రిమ కారణాలను చూపు తూ స్వప్రయోజనాల కోసం మారటం మరొకటి. మరొకస్థాయిలో చూసినప్పుడు, ఎన్నికలకు ముందు, సరిగా ఎన్నికల సమయంలో, ఎన్నికలు ముగిసినాక అంటూ మూడు విధాలైన సమయాలలో ఆ మార్పులు చోటుచేసుకుంటున్నాయి. వీటినన్నింటిని జాగ్రత్తగా పరిశీలించిన మీదట గాని ఏది ఆరోగ్యకరం, ఏది కాదు? దేనివల్ల రాజకీయానికి, ప్రజాస్వామ్యానికి మేలు జరుగవచ్చు, దేనివల్ల కాదు? అనే ప్రశ్నలపై ఒక అభిప్రాయానికి రాలేము. ఇప్పుడు ముందుగా ఆంధ్రప్రదేశ్‌లోని పార్టీ మార్పిడులను చూద్దాము. అక్కడ గత అయిదేళ్లుగా టీడీపీ అధికారంలో, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నాయి. ప్రతిపక్షంలో బీజేపీ, కమ్యూనిస్టులు, జనసేన వంటి మరికొన్ని పార్టీలు కూడా ఉన్నాయి. వీటిలో జనసేన 2014 ఎన్నికల తర్వాత రంగంలోకి వచ్చిన కొత్త పార్టీ. మొత్తానికి వీటికి అన్నింటికి తమ తమ సిద్ధాంతాలు, మ్యానిఫెస్టోలు ఉన్నాయి. ఏ పార్టీలో ఏ సామాజికవర్గానిది ఆధిపత్యమో అందరికీ తెలుసు. ఏ పార్టీ నాయకుని సామ ర్థ్యం, మంచిచెడులు ఏమిటో ఎవరికీ కొత్తగా చెప్పవలసింది లేదు. గతం లో పరిపాలించింది టీడీపీ అయినందున వారి పరిపాలన గురించి కూడా తెలిసిందే. ఇప్పుడు ఎన్నికల వేళ అయినందున ఎవరు ఏ హామీ లు ఇస్తున్నారో చూస్తున్నదే.

రాజకీయవాదులు ఒక పార్టీ నుంచి మరొకపార్టీకి మారటం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు రెండింటిలోనూ ఇటీవల మామూలుకన్న ఎక్కువగా జరుగుతున్నది. అట్లా మారుతున్న వారు అందుకు చెప్తున్న కారణాలు రెండుచోట్ల వేర్వేరుగా ఉంటున్నాయి. అందులో ఏవి సమంజసమైనవో, ఏవి కృత్రిమమైనవో గ్రహించటం నిష్పాక్షికులైన పరిశీలకులకు కష్టమైన విషయం కాదు. ఈ భిన్నమైన కారణాలు ఆ రెండు రాష్ట్రాలలోని మౌలిక రాజకీయ పరిస్థితులకు అద్దం పడుతున్నాయనాలి.

ఎవరు ఎదుటి వారిని ఏమని విమర్శిస్తున్నారన్నది సాధారణ రాజకీయం అయినందున దానిని ఈ జాబితాలోకి తీసుకురావలసిన అవసరం లేదు. ఇటువంటి నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు, పార్టీ మార్పిడులు జరుగుతున్నాయి. అవి ఎట్లానో గమనించండి. మారుతున్న వారిలో కొందరు కనీసం ఒక సాకుగానైనా ఏదో ఒక కారణం చెప్తుండగా, కొంద రు అసలు ఏమీ చెప్పటం లేదు. ఏదో ఒక కారణం చెప్పే దానిలో అది సాకు మాత్రమేనని స్పష్టంగా అర్థమవుతుంటుంది. అందుకు ఒక మోస్త రు విలువ అయినా కన్పించదు. వినేవారికి నవ్వు వస్తుంది లేదా వెగటు పుడుతుంది. అంతేతప్ప ఆ కారణం నిజం అయి ఉంటుందా అని ఒక క్షణం అయినా ఆలోచించాలనిపించదు. ఉదాహరణ ఒకరు ముఖ్యమం త్రి చంద్రబాబుకు ప్రత్యేక హోదా విషయంలో నిజాయితీ లేదంటారు. ఉత్తరాంధ్ర పట్లనో, రాయలసీమ పట్లనో ఏదో ఒక నియోజకవర్గం పట్ల, ప్రాజెక్టు పట్ల, సామాజికవర్గం పట్ల శ్రద్ధ లేదంటారు. చంద్రబాబుకు ఇవి ఉన్నాయని, అయినప్పటికీ వారు అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన టం లేదు. ఇవన్నీ నిజమే అయి ఉండవచ్చు. కానీ పార్టీ ఇప్పుడు మారుతున్న వారికి ఇదంతా గత అయిదేళ్ల కాలంలో గుర్తురాలేదు. పార్టీలు మారే వారిలో కొందరు ఇటువంటి సాకులు వెతకటం ఎప్పుడై నా, ఎక్కడైనా ఉన్నదే. కానీ దానిస్థాయి ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో కన్పించినంతగా లోగడ కనీసం ఉమ్మడి రాష్ట్రంలో లేదు. దీనిఅర్థం చంద్రబాబు ఒక బాధితులు అవుతున్నారని కాదు. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ సమాజం వివిధ కారణాల వల్ల ఇంతగా పతనమైందనే మౌలి క మార్పును గుర్తించాలి. ఈ స్థితికి చంద్రబాబు ఎంత బాధితులో అంత దోషి కూడా. ఈ పతనానికి వీరంతా కారకులు. వీరంతా బాధితులు. తెలంగాణ విషయానికి వస్తే, ఇక్కడ ఇతర పార్టీల నుంచి అధికారపక్షంలోకి మారుతున్న వారు అభివృద్ధి, సంక్షేమం, సమర్థవంతమైన పరిపాలన, నాయకత్వ బలం అనే కారణాలను చూపెడుతున్నారు. ఇందులో ఒక విచిత్రం ఉంది. పార్టీలోకి మారే వారిలో ఎందరికి ఇవే నిజమైన కారణాలు అవుతున్నాయో తెలియదు గాని, అవి తోసిపుచ్చలేనివి మాత్రం కాదని గమనించాలి. గత అసెంబ్లీ తీర్పు ఇందుకు ధృవీకరణం. అది చాలదన్నట్టు కాంగ్రెస్‌తో సహా ప్రతిపక్షాలు అన్నీ గణనీయంగా బలహీనపడుతున్నాయి. తిరిగి కోలుకోగల సూచనలు కనుచూపు మేరలో లేవు.

# కోలాహలంగా నామినేషన్



రాజాం : రాజాం నియోజకవర్గంలో ప్రధాన రాజకీయ పార్టీలు తెలుగుదేశం వైఎస్ఆర్‌సిపి పార్టీలు నామినేషన్‌లు అట్టహాసంగా గురువారం పూర్తి చేశారు.వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్ధి కంబాల జోగులు అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అక్కడి నుండి బొబ్బిలి జంక్షన్ బస్‌స్టాండ్, శ్రీనివాసా ధియేటర్ రోడ్డు మీదుగా తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని ఎన్నికల అధికారి జి.జయాదేవికి తన 3 సెట్టుల నామినేషన్ పత్రాలను అందజేశారు. ఆయనతో పాటూ విజయనగరం పార్లమెంటరీ పార్టీ అభ్యర్ధి బెల్లాన చంద్రశేఖర్, మజ్జి శ్రీనివాస రావ , పాలవలస విక్రాంత్, సిరిపురపు జగన్‌మోహన్‌రావు అందజేశారు. అంతకు ముందు నిర్వహించిన ర్యాలీలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పాలవలస రాజశేఖరం, పాలవలస శ్రీనివాసరావు తో పాటూ పలుమండలాలకి చెందిన నాయకులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ అభ్యర్ధి కోండ్రు మురళీమోహన్ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం , డొంకల మిల్లు జంక్షన్ నుండి బారీ ర్యాలీగా డోలపేట, అంబేడ్కర్ జంక్షన్, బస్ స్టాండ్ మీదుగా బొబ్బిలి జంక్షన్, పోలీసు స్టేషన్‌రోడ్డు మీదుగా తహసీల్దార్ కార్యాలయానికి తన మద్దతు దారులతో చేరుకున్నారు. ఎన్నికల అదికారి జి.జయాదేవికి తన 3 సెట్టుల నామినేషన్ పత్రాలను అమదజేశారు. ఆయనతో పాటూ



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అద్యక్షులు కిమిడి కళా వెంకటరావు, తూర్పుకాపు కార్పోరేషన్ చైర్మన్ కొల్ల అప్పలనాయుడు, వంగర జెడ్‌పిటీసి సభ్యుడు బొత్స వాసుదేవరావునాయుడు, రేగిడి మండల పార్టీ అద్యక్షులు కిమిడి వినయ్‌కుమార్, అందజేశారు. అంతకు ముందు నిర్వహించిన ర్యాలీలో విజయనగరం పార్లమెంట్ పార్టీ అభ్యర్ధి పూసపాటి అశోక్‌గజపతిరాజు, దేశం పార్టీ నాయకులు దుబ ధర్మారావు, మంతిన ఉషారాణి, తో పాటూ పలు మండలాలకి చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### తిప్పల నాగిరెడ్డికి
# ముస్లీం సోదరులంతా మద్దతు పలకాలి



పెదగంట్యాడ : గాజువాక నియోజకవర్గంలో వైసీపీ తరుపున పోటీచేస్తున్న తిప్పల నాగిరెడ్డికి ముస్లీం సోదరు లంతా మద్దతు పలకాలని వైసీపీ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి షేక్ మదీనవలి కోరారు. గురువారం వైసీపీ నగర మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి షేక్ మదీనావలి ఆధ్వర్యంలో 63వ వార్డు ముస్లీం సోదరులు గాజువాక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిగా గా పోటీ చేస్తున్న తిప్పల నాగిరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎమ్‌వివి సత్యనారాయణను, ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తిప్పల నాగిరెడ్డికి తమ పూర్తి మద్దతు వుంటుందని హామీ ఇచ్చారు. అలాగే ఓట్లు వేసి తమ పార్టీని గెలిపించాలని సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో పజుల్, మదీన వల్లి, రహమాన్, షరీఫ్, రబ్బానీ, రిజ్వాన్‌సీస్, అలామ్, సరీఫ్, ఆదీప్, మాము, జాన్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ సమన్వయ కమిటీ సమావేశం



భీమునిపట్నం : భీమిలి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థిగా సబ్బం హరి శుక్రవారం మధ్యాహ్నం నామినేషన్ దాఖలు చేయనున్నారని, ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు కార్యకర్తలు తరలి రావాలని మాజీ మంత్రివర్యులు ఆర్.ఎస్.డి.పి.అప్పల నరసింహరాజు పిలుపునిచ్చారు. గురువారం సబ్బం హరి క్యాంప్ కార్యాలయం లో భీమిలి నియోజకవర్గ టీడీపీ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాయకులు కార్యకర్తలు ఈ ఇరవై రోజులు సైనికుల్లా పనిచేసి ఎమ్మెల్యే గా సబ్బం హరిని, ఎంపీ గా భరత్ లను గెలిపిచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కర్రి సీతారాం, భీమిలి ఎంపీపీ యరబాల కృష్ణవేణి, డి ఎల్ డి ఏ చైర్మన్ గాడు వెంకటప్పడు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు కురిమిన లీలావతి, భీమిలి తగరపువలస డివిజన్ అధ్యక్షులు గంటా.నూకరాజు, కొప్పల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## సమయం కవి

### పరస్పర సహకార భావం

లోకం కేవలం మనిషి కోసం
మాత్రమే సృష్టించబడలేదు
అన్ని ప్రాణులకు సమాన హక్కు
అన్నింటికీ ఒకతే ఆధారభూతమైనది
సర్వం చక్రవర్తి వంటి
మానవుల అజ్ఞాన జనిత ప్రవర్తన
ప్రాణకోటికి అనర్థం
నియంత్రనకర్త మనైషి
కాటువేసే కనురెప్ప ప్రవర్తన
ప్రకృతి వనరులన్నింటినీ
ఏకపక్షంగా స్వాహా
సర్వ ధర్మ నిరతికి
పరస్పర ఆధార విధానానికి త్రిలోదకాలు
పరోపకారం కావాలి సహజ జీవన విధానం

... కవితా రచన
సి.ప్రతాప్
సెల్ నెం: 90636 22665

## తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి దాట్ల బుచ్చిబాబు నామినేషన్

ముమ్మిడివరం : ముమ్మిడివరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి దాట్ల బుచ్చిబాబు గురువారం నామినేషన్ దాఖలు చేశారు. నియోజకవర్గంలో నాలుగు మండలాలైన కాట్రేనికోన, ముమ్మిడివరం, ఐ. పోలవరం, తాళ్ళరేవు మండలాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దాట్ల బుచ్చిబాబు ఎన్నికల ప్రచారం లో ముందుకు దూసుకొని పోతున్నారని తమ కార్యకర్తలు భావిస్తున్నారు. ప్రజల్లో మంచి స్పందన లభిస్తోందని తెలుగు తెలుగుదేశం పార్టీ నాయకులు చెప్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, నడింపల్లి సుబ్బరాజు, రాజు అధిక సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీకి పరి రాజీనామా

అనకాపల్లి ... కాంగ్రెస్‌పార్టీ సభ్యత్వానికి కోరిబిల్లి పరి గురువారం రాజీనామా చేసారు. యువతకు సరైన గుర్తింపు పార్టీ ఇవ్వకపోవడం వలనే, రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. 2017 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీలో చేరి ఆ పార్టీ నాయకులు పిలుపుమేరకు అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఎన్నికల నేపద్యంలో కాంగ్రెస్‌పార్టీ చర్యలు సమంజసంగా లేవన్నారు. మాలాంటి వారిని విస్మరించడం జరుగుతుందన్నారు. కష్టపడి పనిచేసిన మమ్మల్ని సంప్రదించకుండా అభ్యర్దులను ప్రకటించడం ఎంతవరకు సమంజసం అని నిలదీసారు. ఆంధ్రరాష్ట్ర విభజన అనంతరం జరిగిన పరిణామాలలో రాష్ట్రాన్ని విభజించిన కారణంగా కాంగ్రెస్‌పార్టీని ఆంధ్రరాష్ట్ర ప్రజలు తిరస్కరించినా మేము రాహుల్ గాంధి నాయకత్వంలో పనిచేయడం జరిగిందన్నారు. వీటన్నిటిని గుర్తించకపోవడం వలనే కాంగ్రెస్‌పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పదవికి ప్రాధమిక సబ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

## నేడు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అమర్ నామినేషన్

అనకాపల్లి : వైసిపి అనకాపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాధ్ శుక్రవారం ఉదయం రింగురోడ్డులో గల పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి ఆర్డీఓ కార్యాలయంలో నామినేషన్ వేయనున్నట్లు వైఎస్సార్ సిపి పట్టణ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్ సిపి నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు, యువకులు పెద్దఎత్తున తరలివచ్చి అమర్‌నాధ్‌ను ఆశీర్వదించాలని జానకిరామరాజు, కోరారు.

## వైకాపాను వీడి జగన్‌కు అన్యాయం చేశా

కర్నూలు: కర్నూలు జిల్లాలో తెదేపాకు షాక్ తగిలింది. టికెట్ దక్కకపోవడంతో వైకాపాలో చేరనున్నట్లు ఆ పార్టీ కర్నూలు సిట్టింగ్ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ సాయంత్రం వైకాపా అధినేత జగన్‌తో ఆయన భేటీ కానున్నారు. కార్యకర్తలు, అభిమానులతో నిర్వహించిన సమావేశంలో మోహన్‌రెడ్డి మాట్లాడారు. గతంలో వైకాపాను వీడి జగన్‌కు అన్యాయం చేశానని వ్యాఖ్యానించారు. కర్నూలు వైకాపా అభ్యర్థి హఫీజ్ విజయానికి కృషి చేస్తానని మోహన్‌రెడ్డి చెప్పారు. కర్నూలు స్థానం కోసం తెదేపాలో ఇద్దరు నేతలు తీవ్రంగా ప్రయత్నించారు. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న ఎస్వీ మోహన్‌రెడ్డితో పాటు ఎంపీ టీజీ వెంకటేశ్ తనయుడు భరత్ కూడా తెదేపా టికెట్‌కు పోటీ పడ్డారు. ఇరువురు నేతలు అధినేత చంద్రబాబును వేర్వేరుగా కలిసి టికెట్‌ను కేటాయించాలంటూ విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై పార్టీ కార్యకర్తల అభిప్రాయాలను తీసుకుని అభ్యర్థిని నిర్ణయిస్తామని చంద్రబాబు వారితో చెప్పారు.

# రసరమ్యం...రాఘవేంద్ర చరితం



## సంకీర్తన

శ్రీరాఘవేంద్రులు జ్ఞాన సంపన్నుడు, సిద్ధ పురుషుడు. పిలిస్తే పలికే ప్రత్యక్ష దైవం. మంత్రాలయంలోని బృందావన సన్నిధానంలో భక్తులు పొందే శాంతి సంతృప్తుల మాటల కందనివి. అలజడి, అశాంతి, ఆందోళనలతో నిండిన నేటి కుహనా నాగరిక సమాజానికి అటువంటి సత్పురుషుల సాహిత్యం, సాన్నిహిత్యం, సాన్నిధ్యం ఎంతో అవసరం. అది నిరంతరం వెలిగే అఖండ జ్యోతి. ఈ చిన్న శ్లోకం శ్రీ రాఘవేంద్రుల వ్యక్తిత్వాన్ని దైవత్వాన్ని శక్తిమత్వాన్ని సూచిస్తుంది.

**ఆరాధ్యదైవం**

మధ్వ సాంప్రదాయంలో ఆధ్యాత్మికంగా అత్యున్నత స్థాయికి చెందిన యతివరేణ్యుడు శ్రీ రాఘవేంద్రస్వామి. నిత్య సత్య చైతన్యమూర్తి. భౌతికంగా కనిపించకపోయినా తన దివ్య మహిమలతో, లీలలతో ఆశ్రిత భక్తకోటికి దయామయుడుగా ఆపద్బాంధవుడుగా, రక్షకుడుగా ఆరాధ్య దైవమైనాడు. శ్రీ రాఘవేంద్రస్వామి పీఠాధిపత్యం వహించిన తర్వాత అంతవరకు సమతీంద్ర మఠంగా ఉన్నది రాయ మఠంగా మార్పుచెందింది. గత జన్మలలో దేవతాగణంలో శంకువరుణుడనీ, తదుపరి భక్త ప్రహ్లాదుడనీ, ఇటీవలి కాలంలో వ్యాసరాయలనీ శ్రీ రాఘవేంద్రుని గురించి మధ్వ సంప్రదాయం విశ్వాస పూర్వకంగా భావిస్తుంది. దానిని కర్నాటక హరిదాస సంప్రదాయం కూడా సమర్థిస్తుంది.మధ్వ గురుపరంలో శ్రీరాఘ వేంద్రులది విశిష్టస్థానం. జీవసమాధి చెంది మూడువందల ఏళ్లు దాటినప్పటికీ ఆయన శక్తి ప్రభావం నిత్య నూతనంగా వర్ధిల్లుతున్నదనడానికి నిరంతరాయంగా భక్తి ప్రపత్తులతో బృందావన దర్శనానికి వస్తున్న అపార జన సందోహమే సాక్ష్యం.పేదరికంతో మగ్గిన స్వామి శ్రీ రాఘవేంద్రస్వామి 1571లో కాంచీపురం సమీపం లోని భువనగిరిలో నిరుపేద కుటుంబంలో పవిత్రవర్తనులైన తిమ్మన్న భట్టు, గోపికాంబ దంపతులకు జన్మించాడు. తల్లి దండ్రులుపెట్టిన పేరు వెంకట నాధుడు. వీరి తాతగారు శ్రీకృష్ణదేవరాయల ఆస్థాన వైణికుడిగా వుండేవారు.

వెంకటనాథుడి బాల్యంలోనే తల్లిదండ్రులు గతించారు. బావగారైన లక్ష్మీనారాయణ చేరదీశాడు. బావగారి పెంపకంలోనే వెంకటనాథుడు సర్వశాస్త్ర పారంగ తుడయ్యాడు. యుక్తవయసు రాగానే సరస్వతి అనే కన్యతో వివాహమైంది. ఓ పిల్లవాడు కూడా పుట్టాడు. కాని వెంకటనాథునికి దరిద్రం దావాలనంలా చుట్టుముట్టింది. ఆదుకునేవారెవరు లేరు. నిస్సహాయ స్థితిలో వెంకటనాథుడు భార్యాబిడ్డలతో కలిసి కుంభకోణం చేరుకున్నాడు. అనూహ్యంగా అక్కడ తాత్కాలికంగా బసచేసిన సుధీంద్ర తీర్థులవారి ఆశ్రయం లభించింది.

సుధీంద్రుడు కొత్త శిష్యుడైన వెంకట నాధుని ఎంతో ప్రేమగా ఆదరించాడు. శిష్యుని అసమాన్య ప్రజ్ఞాపాటవాలకు ఆశ్చర్య పోయాడు. అతని మేథాశక్తిని, శాస్త్ర జ్ఞాన ప్రావీణ్యాన్ని అభినందించకుండా ఉండలేకపోయాడు. జ్ఞాన వరిష్టుడైన వెంకట నాధుని వినయ విధేయతలు చిత్తశుద్ధీ గురువైన సుధీంద్ర యతీంద్రులను బాగా ఆకర్షించాయి. వయో భారంతో వున్న సుధీంద్రులు శిష్యుడైన వెంకటనాధుని ఒక రోజు చేరపిలిచి వెంకట నాథా! నేను వృద్ధాప్యంలో ఉన్నాను. ఈ శరీరం నేడోరేపో అన్నట్టుగా ఉంది.

రామచంద్రమూర్తి ఆరాధన నిరంతరాయంగా కొనాగించేందుకు నా తర్వాత ఈ పీఠాధిపత్యం నీవు వహించాలి అని తన మనసులోని కోరికను బయట పెట్టాడు. తకు భార్యాబిడ్డలున్నారని కుటుంబ పోషణ చేసి వారిని సుఖపెట్టడం తన బాధ్యత అని తన అశక్తతను వెల్లడించాడు వెంకట నాథుడు.

గురువుగారి కోరికను తీర్చలేక పోతున్నం దుకు వ్యాకులపడుతూ ఇంటికి చేరుకున్నాడు. భార్యకేమీ చెప్పలేదు.




## నేడు ఎంపీ అభ్యర్థి
## ఆడారి ఆనంద్ నామినేషన్

యలమంచిలి రూరల్ : తెలుగుదేశం పార్టీ అనకాపల్లి ఎంపి అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ ఈ నెల 22వ తేదీన శుక్రవారం విశాఖ కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ వేయనున్నారు. విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి తులసీరావు తనయుడు కావడంతో జిల్లాలో అన్ని నియోజకవర్గాల నుండి భారీ సంఖ్యలో ఎమ్మెల్యే అభ్యర్థిలు, ఎమ్మెల్సీలు, జెడ్పీ చైర్ పర్సన్‌లు, ఎంపిపిలు మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, విశాఖ డెయిరీ పాలకవర్గం సభ్యులు, సొసైటీల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలిరానున్నారు. ఇప్పటికే జిల్లా టిడిపి అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు, ఎంపి అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌లు ఆయా నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లతో నామినేషన్ల ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ప్రతీ నియోజకవర్గం కేంద్రం నుండి అధిక సంఖ్యలో అభిమానులు, బైక్ ర్యాలీలతో ఆనంద్‌కుమార్ మద్దతు తెలిపారు.

**ప్లాట్లు అమ్మకంనకు గలవు**

సబ్బవరం మండలంలో ఆరిపాక మెయిన్‌రోడ్డులో 22 సెంట్లు, 190 చ॥గ॥, 173 చ॥గ॥ ఇల్లు వుడా ప్లాట్లు మరియు పంచాయితీ ప్లాట్లు అమ్మకంనకు కలవు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 9866955823; 8247641310

## మౌన ముద్రలో భాస్కరుడు

పెద్దాపురం : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ముఖ్య అనుచరుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి అత్యంత సన్నిహితుడు, మాజీ శాసనసభ్యుడు, మాజీ శాసన మండలి సభ్యుడు, మాజీ ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షుడు అయిన బొడ్డు భాస్కర రామారావు ప్రస్తుతం మౌనముద్రలో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

పెద్దాపురం టికెట్టు ఆశించిన, రాజమండ్రి ఎంపీ టిక్కెట్ కేటాయించిన వైయస్‌ఆర్‌సీపీ కోరిన, జనసేన ఆకర్షించిన భాస్కరుడుకి కాలం కలిసిరాకపోవడంతో ఆయన నిరాశకు లోనై మౌనం వహించినట్లు కార్యకర్తలు అంటున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చి 4 రోజులైంది. పార్టీ ప్రచారం ముమ్మరం చేశాయి. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అయింది. కాని భాస్కరుడి పేరు ఎక్కడ వినిపించకపోవడం సర్వత్ర చర్చనీయాంశం అయింది.

ఒక వైపు తెలుగుదేశం తరపున పోటీ అభ్యర్థిగా నిమ్మకాయల చినరాజప్ప, వైయస్‌ఆర్‌సీపీ తరపున కాకినాడ పార్లమెంటు సభ్యులు తోట నరసింహం భార్య తోట వాణి, జననేత తరపున తుమ్మల రామస్వామి విస్త్రత ప్రచారం నిర్వహించడం జరుగుచున్నది. ఇంతటి సీనియర్ రాజకీయ నేత రానున్న ఎన్నికలలో కనీసం ఇండిపెండెంట్ అయిన పోటీ చేస్తారని అభిమానులందరూ ఎంతో ఆశగా, ఆతృతగా ఎదురు చూశారు. కాని నేటి వరకు భాస్కరుడి నుండి ఏ నిర్ణయం రాకపోవడం, మౌనం వహించడంతో అంతా నిరాశ వ్యక్తం చేస్తున్నారు. త్వరలో భాస్కర రామారావు నిర్ణయం కొరకు ఎదురుచూస్తున్నారు.

## వైసిపి అభ్యర్థిగా నేడు నామినేషన్ వేయనున్న అథీప్‌రాజ్
### వేలాదిగా కార్యకర్తలు, ప్రజలు,అభిమానులు తరలి రావాలని పిలుపు



సబ్బవరం : మండల కేంద్రంలో ఉన్న వైసిపి కార్యాలయంలో గురువారం కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వైసిపి పెందుర్తి అభ్యర్థి అథీప్‌రాజ్ పాల్గొని మాట్లాడుతూ పెందుర్తి అసెంబ్లీ అభ్యర్థిగా నామినేషన్ వేయడానికి వేలాదిగా తరలి రావాలని కార్యకర్తలు పిలుపునిచ్చారు. వైసిపి విజయానికి అందరూ సమిష్టిగా పనిచేయాలని ఎక్కడ లోపాలున్నా సరిదిద్దుకోవాలన్నారు. తెలుగుదేశం వారు విశాఖ డెయిరీ పాల కేంద్రాల ద్వారా నగదు, మధ్యం పంపిణీ చేయడానికి సిద్దంగా ఉన్నారని వారిని తిప్పి కొట్టడానికి మన వైసిపి కార్యకర్తలందరూ ఎప్పటికప్పుడు కనిపెట్టి అధికారులకు తెలియజేయాలని కోరారు.అవినీతి పరుల ఆటలు సాగకుండా చేయాలన్నారు. ఓటింగులో రెండు ఓట్లు ఇస్తారని ఒక ఓటు ఎమ్మెల్యే అథీప్‌రాజ్‌కు మరో ఓటు ఎంపి అభ్యర్థి డాక్టర్ కాంద్రేగుల సత్యవతమ్మకు వేయమని ప్రజలకు వివరించాలని వైసిపి కార్యకర్తలను కోరారు. ఆడారి తులసీరావు కొడుకు ఆనంద్ టిడిపి తరపున పోటీ చేస్తున్నారని అందుకే టిడిపి వారు పాలకేంద్రాలను వినియోగించుకుని పిఎస్‌లు ద్వారా ప్రాచరం సాగిస్తున్నారని ఆరోపించారు. అనంతరం వైసిపిలో లగిశెట్టిపాలెంకు చెందిన బండారయ్య ఆధ్వర్యంలో కొంతమంది వైసిపిలో చేరారు.వారిని సాదర పూర్వకంగా అథీప్‌రాజ్ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ అధ్యక్షులు కొటాన రాము, వనం అచ్చెంనాయుడు,తుంపాల అప్పారావు, వడ్డాది అప్పలరాజు, కె రాజు, కొటాన కోటయ్య, శరగడం రాము, బొడ్డేడ మహలక్ష్మినాయుడు, సబ్బవరపు సత్యనారాయణ (బుజ్జి) లాలం వెంకటసతీష్‌కుమార్, కేశవరావు, టి.శేఖర్, కొటాన వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## గాజువాక బీజేపీ అభ్యర్థిగా పులుసు

గాజువాక: జరుగనున్న సార్వత్రిక ఎన్నికలలో గాజువాక నియోజకవర్గం బీజేపీ అభ్యర్థిగా బరిలో నిలవనున్నట్లు మాజీ మేయర్ పులుసు.జనార్ధనారావు తెలిపారు.ఈ మేరకు గురువారం ఆయన గృహంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా జనార్ధనరావు మాట్లాడుతూ శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలకు బీజేపీ అభ్యర్థిగా నామినేషన్ వేయనున్నానని ఆ కార్యక్రమంలో విశాఖ ఎంపీ కంభంపాటి.హరిబాబు,ఎమ్మెల్సీ మాధవ్ సహా పలువురు ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు.

ఎన్నికలలో భారతీయ జనతాపార్టీ అభ్యర్థిగా అవకాశం కల్పించినందుకు పార్టీ అధిష్టానానికి,అలాగే మద్దతుగా నిలిచిన స్థానిక బిజెపి శ్రేణులకు కృతజ్ఞతలు తెలియజేసారు.దేశంలోనే ఏ రాష్ట్రానికి లేనివిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అధికశాతం నిదులు ఇచ్చిన ఘనత భారతీయ జనతాపార్టీకే దక్కిందని అటువంటి పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో దిగుతున్నందుకు ఆనందంగా ఉందని అన్నారు.గతంలో రెండుసార్లు కౌన్సిలర్ గా,మరోమారు కార్పొరేటర్ గా అలాగే మహావిశాఖ నగరమేయర్ గా సేవలం దించిన తాను ఆ సమయంలో ప్రజలకు అవసరమైన రోడ్లు,డ్రైనేజీ, మంచినీరు వంటి అనేక మౌలిక సదుపాయాలు కల్పించటం జరిగిందని, అందువల్ల ప్రజాక్షేమమే లక్ష్యంగా సుపరి పాలన అందించే తన వంటి నాయకులకు ప్రజల నీరాజనాలు అన్ని వేళలా ఉంటాయన్నారు. గాజువాక నియోజకవర్గంలో ఎంతమంది నాయకులు బరిలో ఉన్నా ప్రజల మద్దతుతో తనను గెలుపు వరిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.గాజువాక నియోజకవర్గంలోని 16 వార్డులలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలే తనను గెలుపు బాటలో నడిపిస్తాయని పేర్కొన్నారు.ఈ సమా వేశంలో పలువురు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భీమిలి జోనల్ కమినర్‌గా
## చుక్కల గోవిందరాజులు



భీమునిపట్నం : భీమిలి జోనల్ కార్యాలయం కమీషనర్ గా చుక్కల.గోవింద రాజులు గురువారం బాద్యతలు చేపెట్టారు. ఇక్కడ విదులు నిర్వ హించిన పి.దుర్గాప్రసాద్ జోన్ 1 ఇదివరలో బదిలీ పై వెళ్ళారు.ఇంత వరకు భీమిలి జోనల్ కార్యాలయం కు అదనపు బాధ్యతలు చేపట్టారు.

### దీవిస్ ఆద్వర్యంలో ఏడు పంచాయతీలకు
## బ్లీచింగ్, ఫినాయిల్ పంపిణీ



భీమునిపట్నం : భీమిలి మండలం లో గురువారం దీవిస్ కంపినీ వారు టి.నగరప్పాలెం,గుడివాడ, మూలకుద్దు,చిప్పాడ,పెద నాగమయ్య పాలెం,అన్నవరం తూడెం ఏడు పంచాయతీలు బ్లీచింగ్ పినాయిల్ పంపిణి చేశారు. అన్ని పంచాయతీలకు పది ఏళ్ళ నుంచి సానిటేషన్ మంచినీటి సౌకర్యాలు కలిపిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దీవిస్ సామాజిక సేవా విభాగం అదికారి ఇ ఎస్ నాగరాజు,దీవిస్ సిబ్బంది జే.వి.మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

## సర్వశిక్షాణా అభియాన్ ఆధ్వర్యంలో సింద్రోమ్ డే




భీమునిపట్నం :ˇ ఆంధ్రప్రదేశ్ సర్వశిక్షానా అబియన్ ఆద్వర్యం లో గురువారం భీమిలి భవిత కేంద్రం లో డౌన్ సింద్రోమ్ డే ప్రత్యక అవసరాలు గల పిల్లలు వారి తల్లిదండ్రులు మండల విద్యాశాఖకారి సి ఆర్ పి లు ఐ ఆర్ టి మాట్లాడుతూ డౌన్ సింద్రోలు సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిదిగా సి.బిఎం. స్కూల్ ఉపాద్యాయులు రామునాయుడు మాట్లాడుతూ సర్వశిక్షానా అబియన్ ద్వారా ప్రత్యక అవసరాలు గల పిల్లలకు ప్రభుత్వం కలిపిస్తున్న సదుపాయాలు గురించి తలిదండ్రులకు వివరించారు ప్రతి రోజు పిల్లలను భవిత కేంద్రానికి పంపడంవలన వారిలో అభివృద్ధి వస్తుందని సూచించారు. ఈ కార్యక్రమం లో ఐ ఇ ఆర్ టి కేజియా కుమారి,ఎస్.ఎస్.ఎస్.కుమారి, సి ఆర్ పి లు పాల్గొన్నారు.

## భారీ స్థాయిలో నర్సీపట్నం వైసీపీ అభ్యర్థి గణేష్ నామినేషన్

నర్సీపట్నం : నర్సీపట్నం నియోజకవర్గ వైసిపి అభ్యర్థి పెట్ల ఉమాశంకరగణేష్ గురువారం భారీ జనసందోహం మధ్య నామి నేషన్ వేశారు. పెదబడ్డేపల్లి వైసిపి కార్యాలయం నుండి భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తల నడుమ బయలుదేరి అడు గడుగునా అబివాదం చేస్తూ గణేష్ నామినేషన్‌కు తరలివెళ్లారు. గణేష్ నామినేషన్ వెంట సుమారు 2వేల బైక్‌లతో ర్యాలీగా వెళ్లారు. అనంతనం ఆర్డీవో కార్యాలయంలో గణేష్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్సీ డివి.సూర్యనారాయణరాజు, అనకాపల్లి ఎంపి అభ్యర్థి సత్యవతి, మున్సిపల్ వైసిపి అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, సీనియర్ నాయకులు అంకంరెడ్డి జమీలు, బోళెం నర్సింహమూర్తి, వేలాదిగా కార్యకర్తలు, నాయకులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



నామినేషన్ వేసేందుకు భారీగా వెళ్తున్న నర్సీపట్నం వైసిపి అభ్యర్థి గణేష్

## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగు మెటీరియల్ పంపిణీ కేంద్రం పరిశీలన

పెద్దాపురం : ఎమ్మెల్సీ ఎన్నికల అబ్జర్వరు జె.ఎస్.వి.ప్రసాద్ గురువారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం ప్రాంగణంలో శుక్రవారం అనగా 22వ తేదీ పెద్దాపురం డివిజన్ కు సంబంధించి ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగు మెటీరియల్ పంపిణీ కేంద్రాన్ని అబ్జర్వరు జె.ఎస్.వి.ప్రసాద్, ఆర్డీఓ ఎన్.ఎస్.వి.బి.వసంతరాయుడుతో కలిసి పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా వెబ్ కాస్టింగ్ కు కేటాయించిన ఇంజనీరింగు విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ పోలింగు కేంద్రంలో వెబ్ కాస్టింగు సరైన రీతిలో ఏర్పాటు ద్వారా పోలింగు సరళి స్పష్టంగా ప్రసారమవుతుందని దీనిని వెబ్ కాస్టింగ్ టీములు దృష్టిలో పెట్టుకోవాలన్నారు. అనంతరం సామాగ్రిని తీసుకువెళ్ళుటకు వచ్చిన పోలింగు అధికారుల పోలింగు సామాగ్రిని పరిశీలించి పోలింగు అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. అనంతరం పోలింగు సిబ్బంది మెటీరియల్ తీసుకుని వారికి కేటాయించిన రూటు బస్సులు ద్వారా సామాగ్రిని తీసుకుని వారి పోలింగు కేంద్రాలకు వెళ్ళడం జరిగింది. ఉదయం 8 గంటలకు పోలింగు మెటీరియల్ పంపిణీ మొదలై 10 గంటల కల్లా పూర్తి చేయడం జరిగింది. పెద్దాపురం డివిజన్ లో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగు శుక్రవారం ఉదయం 8 గంటలకు ప్రారంభ మై సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుంది. డివిజన్ లో 20 పోలింగు కేంద్రాలలో 18,165 మంది ఎమ్మెల్సీ ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. 115 మంది పోలింగు అధికారులు, సిబ్బంది పోలింగు ప్రక్రియలో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగు అధికారి కె.గోపాలకృష్ణ, ఆర్డీఓ కార్యాలయం ఏఓ నాంచారయ్య, ఎలక్షన్ డిటి రామ్ కుమార్, తదితరులు ఉన్నారు. నెట్లో ఫొటోలు పంపబడినవి. ఈ నెల 22వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు ఓటరు గుర్తింపు కార్డులేని ఓటర్లకు ప్రత్యామ్నాయంగ మరో 11 ధృవపత్రాలను అనుమతి ఇస్తూ ఎన్నికల కమీషన్ ఉత్తర్వులు జారీ చేసిందని ఆర్డీ ఓ ఎన్.ఎస్.వి.బి.వసంతరాయుడు తెలిపారు. ఓటర్లు తమ పాస్ పోర్టు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరియు పబ్లిక్ రంగసంస్థలు జారీ చేసిన సర్వీస్ ధృవపత్రాలు, ఆధార్ కార్డు, ఎమ్.పి, ఎమ్ఎల్ఎలకు జారీ చేసిన అధికార గుర్తింపు కార్డులు, ఫొటోతో కూడిన బ్యాంకు/పోస్టాఫీసు పాసుబుక్, ఎం.ఎన్.ఆర్.ఇ.జి.ఎ.జాబ్ కార్డు, కార్మిక మంత్రిత్వశాఖ జారీ చేసిన ఆరోగ్యభీతస్మార్ట్ కార్డు, ఫొటోతో కూడిన పించన్ పుస్తకం, ఎన్.పి.ఆర్ క్రింద ఆర్.జి.ఐజారీ చేసిన స్మార్ట్ కార్డులు కలిగి ఉన్న వారిని కూడ ఓటు వినియోగించు కోవడానికి అనుమతించాలని ఆదేశాలు జారీ చేసింది. పెద్దాపురం అసెంబ్లీ నియోజకవర్గానికి 4వ రోజైన గురువారం ఒక నామినేషన్ వచ్చి నట్లు ఆర్వో వసంతరాయుడు తెలిపారు. గురువారం పెద్దాపురం అసెంబ్లీ నియోజకవర్గానికి బి.జె.పి.పార్టీ అభ్యర్థిగా యార్లగడ్డ వెంకటరామ్ కుమార్ 2 సెట్ల నామినేషన్ వేయడం జరిగిందని ఆర్వో తెలిపారు.

## చంద్రబాబు రాజకీయ వ్యభిచారి
### బిజెపి రాష్ట్రప్రచార నిర్వహణ కమిటి ఛైర్మన్



విజయనగరం: చంద్రబాబు పచ్చి రాజకీయ వ్యభిచారి అని బిజెపి రాష్ట్ర ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్, ఎంఎల్‌సి సోము వీరయ్య ఘటుగా వ్యాఖ్యానించారు. బుధవారం ఇక్కడ హొటల్ జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 98లో ఇందిరాగాంధీతో పొత్తుపెటుటకుని ఎన్టీఆర్పఐ పోటీచేస్తానన్నాడు. 83లోకాగ్రెస్‌లో ఓటిపోయి ఎన్టీఆర్ దగ్గరకు చేరాడు. 89లో ఎన్టీఆర్ ను ఓడించేందుకు లక్ష్మీపార్వతిని దగ్గరకు చేర్చాడు. 95లో ఎన్టీఆర్‌పైనే వైప్రాయ్ హొటల్ దగ్గర చెప్పులు విసిరించాడు. ముందు వాజ్‌పేయ్‌కి మద్ధతు ఇవ్వకుండా అడ్డం పలికాడు.98లో అదే వాజ్‌పేయ్‌కి మద్దతు ఇచ్చాడు. 2004అలిపిరి సంఘటననే అఉసుగా తీసుకుని మళ్ళీ బిజెపితో పొత్తుకు వచ్చియుపిఎ...మోడీ దయతో రాష్ట్రాన్ని ఏలాడు. నిజానికి కాంగ్రెస్ రక్తం చంద్రబాబుదని ఆయన అన్నారు. ఎంతో సైలెంట్ రివల్యూషన్ అభివృద్ధిలో చూపెడుతున్న మోదీని గద్దె దింపేందుకు కుట్ర రాజకీయాలు చేయడం ఆయనకు అలవాటని దుయ్యబెట్టారు. 125 కోట్ల రూపాయలకు విద్య కోసం కేటాయించాం. ఇంకాకనీసం పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదు. 20వేల కోట్లు రూపాయలు వైద్యం కోసం ఇచ్చాం. విశాఖ రిమ్స్‌కు 200 కోట్లు కేటాయించలేకపోయారు. భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణం చేస్తారని ఆశిస్తే...వడ్డీకి రుణాలు తెచ్చి భూములు కొన్నాడు. ఇంకా ఆ రుణాలు చెల్లించేందుకు మమరలా రుణాలు తీసుకుంటున్నాడు. రాష్ట్రంలో ఏప్రయోజం ఉండదని ఒక్క తన కొడుకు కోసం..తనకోసమే పనిచేస్తాడని వ్యాఖ్యానించారు. బిజెపిది కమిట్‌మెంట్ ఉన్న పార్టీ అని, టిడిపిది కరప్టెడ్ పార్టీ ని అని వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో బిజెపి అసెంబ్లీ నయోజక వర్గ అభ్యర్ధులు, మరియు పార్టీ రాష్ట్ర నేతలు పాకలపాటి సన్యాసిరాజు, బవిరెడ్డి రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఎన్నికల ప్రచారం : మంత్రి మల్లాడి

యానాం : పుదుచ్చేరి లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి వైద్యలింగంకు మద్దతు ఎన్నికల ప్రచారాన్ని శుక్రవారం నిర్వహిస్తున్నట్లు పుదుచ్చేరి ఆరోగ్యశాఖామంత్రి మల్లాడి కృష్ణారావు తెలిపారు. శుక్రవారం దరియాలతిప్ప రామాలయంలో 9.45 ని॥లకు నాయకులు, కార్యకర్తలు, గ్రామపెద్దలు, మహిళల సమక్షంలో వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. ఉదయం 9 గంటలకు నాయకులు, కార్యకర్తలు మోటారస సైకిలస పై దరియాల తిప్ప చేరుకుంటారు.

అనంతరం దరియాలతిప్పలో ఇంటింట ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. పుదుచ్చేరి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల కరపత్రాలను పంపిణీ చేస్తామన్నారు. శుక్రవారం పుదుచ్చేరిలో కాంగ్రెస్ అభ్యర్థి వి.వైద్య లింగం సిఎం వి.నారాయణస్వామి, మంత్రులు, నాయకుల సమక్షంలో నామినేషన్ దాఖలు చేయనున్నట్లు తెలిపారు.

ఆదివారం రాత్రికి సిఎం వి.నారాయణస్వామి, అభ్యర్థి వి.వైద్య లింగం యానాం చేరుకుని సోమవారం నియోజకవర్గంలోని ఎన్నికల ప్రచారం మోటార్ సైకిల్‌పై ర్యాలీ, వివిధ సెంటర్‌లలో రోడ్‌షో నిర్వహించాలి. ప్రజలను ఓటు వేయాలని కోరనున్నామన్నారు. ఈ ప్రచారంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## టీడీపీ నాయకులు వైసీపీలోకి చేరిక



,మునిపట్నం : స్థానిక వై.సి.పి.కార్యాలయం లో భీమిలి నియోజిక వర్గ వై ఎస్ ఆర్ సి పి పార్టీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాస రావు ఆద్వర్యం లో భీమిలి మున్సిపాలిటీ కి సంబంధించి సీనియర్ నాయకులు మాజీ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్, .మైలపల్లి. షణ్ముఖ రావు, రాష్ట్ర నాగ వంశం కమ్యూనిటీ కోశాధికారి, సీనియర్ టీడీపీ నాయకులు . అప్పికొండ అప్పల నాయుడు,.కొయ్య రాంబాబు,.రాగోతు నర్సింగ రావు, కుమార్ రాజా , దారపు వెంకటేష్, మోకర అప్పా రావు , ఎచ్చెర్ల హరి, ఆకుల శ్రీను,. కనకల.కాంతం,. పద్మనాభం మండలం పొట్నూరు గ్రామానికి చెందిన భూసురోతు అప్పారావు కొపరెటివే బ్యాంకు వైస్ ప్రెసిడెంట్ రెడ్డిపల్లి సొసైటీ మరియు ఆనందపురం మండలం కి చెందిన బంటుపల్లి ధనలక్ష్మి పాటు సుమారు 600 మంది వైస్సార్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు.వీరికి పార్టీ కండువాలు వేసి పార్టీ లోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా మైలపల్లి.షణ్ముఖరావు మాట్లాడుతూ అవంతి శ్రీనివాస్ రావు గత 20 ఏళ్లుగా అవంతి ఫౌండేషన్ ద్వారా తన సొంత డబ్బు తో రాజకీయాలకు అతీతంగా ఎన్నో సేవ కార్యక్రమాలు చేసి ప్రజల మన్నన పొందారని అందుకే ఈరోజు అవంతి శ్రీనివాస్ రావు ని భీమిలి నియోజిక ప్రజలు ఆయన సేవలని కోరుకుంటున్నారని, గతం లో భీమిలి ఎం.ఎల్.ఎ. గా నిత్యం నియోజిక వర్గ ప్రజలకు అందుబాటులో వుంటూ 750 కోట్ల తో భీమిలి ని అభివృద్ధి పదం లో నడిపారని అలాగే అనకాపల్లి ఎం.పి. గా వుంటూ నిత్యం కేంద్రం తో పోరాడి రైల్వే జోన్ సాధించారు. అని చెప్పారు. భీమిలి అవినీతి లో కాకుండా అభివృద్ధి లో ముందు ఉంచాలి అని ఆలోచన తో ముందుకు నడుస్తున్నారు అని చెప్పారు.

ఈ కార్యక్రమం లో దాట్ల.పెద్దబాబు, చిల్ల.భాస్కర్ రెడ్డి, అల్లిపిల్లి నరసింగరావు,జీరు.వెంకట రెడ్డీ, శ్రీనివాస్ రెడ్డి , భాగం.గోపాలరావు,బి.నరసింహమూర్తి,ఎస్.కరుణాకర రెడ్డి, బంటుపల్లి. నాగరాజు భీమిలి డివిజన్ వై.సి.పి.17వ వార్డ్ అధ్యక్షులు ఎర్నింటి.అప్పారావు, ఆర్ ప్రబాకర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకోసం శ్రమించాను వారేనన్ను గెలిపిస్తారు

- పండుగలా.. ఎమ్మెల్యే వాసుపల్లి నామినేషన్- కనకమ్మకు, దుర్గమ్మకు భక్తితో పూజలు
- వేలాదిమంది అభిమానులతో భారీ ర్యాలీ
- అడుగడుగునా జనం జేజేలు



విశాఖపట్నం : ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ నామినేషన్ ఘట్టం పండుగలా జరిగింది. వేలాది మంది అభిమానులతో భారీ ర్యాలీతో వచ్చి నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం బురుజుపేట శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికీ ఘనంగా పూజలు నిర్వహించారు. అక్కడనుంచి ర్యాలీగా బయలుదేరి పూర్ణామార్కెట్లకు చేరుకున్నారు. అక్కడ దుర్గమ్మకు భక్తితో పూజలు జరిపారు. అనంతరం టర్నర్ చౌల్ట్రీ తాశీల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వచ్చి నామినేషన్ దాఖలు చేశారు. ఆయనకు అడుగడుగునా జనం జేజేలు పలికారు. హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. విజయోస్తు అంటూ దీవెనలు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఏపీ రూంల్లోనే ఏనాడు కూర్చోలేదన్నారు. ఉరుములు.. వానల్లోనూ.. మండుటెండల్లోనూ.. ఫెను తుఫాను, ప్రకృతి విలయాల్లోనూ.. ప్రజల కోసం శ్రమించానన్నారు. సమస్యలు పరిష్కారం కోసం పేద ప్రజలు కష్టాలు పడకూడదనే లక్ష్యంతో ప్రజాదర్బార్లు నిర్వహించి ఐదేళ్లు వారి మధ్యలోనే ఉన్నానన్నారు. అనారోగ్యంతో మంచాన పడ్డ పేదలకోసం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ. 11 కోట్లు అందించామన్నారు. పేద ప్రజలేనన్ను గెలిపిస్తారని స్పష్టం చేశారు. ఐదేళ్లలో దక్షిణ నియోజకవర్గానికి మహర్దశ పట్టించామన్నారు. అభి వృద్ధి పనులతో దక్షిణం రూపురేఖలను సమూలంగా మార్చేశామన్నారు. సంక్షేమ ఫలాలు అందించి పేదల రుణం తీర్చుకున్నారు. నజీర్, కాదా భాస్కర్, బుచ్చా రాముర్రెడ్డి బెహరా వెంకటరత్నం, యర్రబెల్లి ప్రభాకరరావు, బొట్టా పరదేశీ యాదవ్, సత్యవతి, చిన రెహమాన్, ఫైజల్ రెహమాన్, బాపూ ఆనంద్, రామానంద్, సింహాద్రి ప్రసాద్, అయితా మాణిక్యం, గరికిన ప్రతాప్, గనగళ్ల రామారాజు తదితరులు పాల్గొన్నారు.

## గంటా భయపెడితే

# భయపడేవారు లేరు

## గంటాకు కేకే రాజు స్వీట్ వార్నింగ్



సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గంలో గంటా అనుచరుల ఆకతాయితనాలు, హెచ్చరికలు పెచ్చుమీరుతున్నాయని, వారి హెచ్చరికలకు ఉత్తర నియోజకవర్గంలో భయపడేవారు లేరని ఉత్తర నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త కేకే రాజు అనుచరులు హెచ్చరించారు. గురువారం కేకే రాజు నామినేషన్‌కు ఎవ్వరూ హాజరు కావద్దంటూ బుధవారం రాత్రే గంటా అనుచరులు నియోజకవర్గంలోని పలు వార్డులలో ఉన్న అనుబంధ సంఘాల వారికి, డ్వాక్రా సభ్యులకు హెచ్చరికలు జారీచేసినట్లు తెలియవచ్చింది. ఈ విషయం తెలుసుకున్న కేకే రాజు వర్గీయులు గంటా అనుచరులకు దీటుగానే సమాధానమిచ్చారు. ఎన్నికల్లో సామరస్యంగా పోటీ చేసి ఎవరి ఏజెండాతో వారు ప్రజల మనసులు గెలుచుకుని గెలుపును సాధించాలే తప్ప ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసి ప్రలోభాలను ఎరగా చూపరాదని కేకే రాజు వర్గీయులకు గంటా అనుచరులకు స్వీట్ వార్నింగ్ ఇచ్చినట్లు అభిజ్ఞవర్గాల భోగట్టా. గంటా అనుచరులు ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా వైఎస్ఆర్ సీపీ కేకే రాజు నామినేషన్‌కు వేల సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు తరలి వచ్చి నామినేషన్ ర్యాలీని విజయవంతం చేసి కేకే రాజును ఆశీర్వదించారని అభిమానులు పేర్కొన్నారు.

# సింహాద్రి అప్పన్నకి పెళ్లికుదిరే..



సింహాచలం :సింహగిరివాసుడు ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్యదయవము శ్రీ సింహాద్రిఅప్పన్నకి తనసోదరి శ్రీ పైడితల్లి అమ్మవారి కుమార్తెతో వివాహం కుదిరింది

ప్రతియేడు అప్పన్న కళ్యాణోత్సవానికి ముందు పాల్గుణ శుద్ధ పౌర్ణమినాడు నిర్వహించే ఉత్సవం డోలోత్సవం దీన్నే భక్తులు వాడుకలో బొట్టినడిగే పున్నమిగా నానుడి.

డోలోత్సవం పురష్కరించుకొని సింహాద్రినాధున్ని వేకువజామున సుప్రభాతసేవతో మేల్కొల్పి అనంతరం ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి ఉత్సవమూర్తులైన గోవిందరాజస్వామివారిని ఉభయదేవరులను సుందరంగా అలంకరించి మెట్లమార్గంగుండా కొండాద్రిగువ పుష్కరిణి మండపానికి చేర్చి స్వామివారిని పెళ్లికొడుకుగా సిద్ధంచేసి సోదరి పైడితల్లివద్దకు వెళ్లి పెళ్ళికి పిల్లని అడుగగా సోదరి నిరాకరించగా మరల ప్రత్యేక చర్చలు జరిపి సోదరిని వప్పించడంతో సోదరి కుమార్తెను ఇచుట్టుకు సమ్మతి తెలియజేయడంతో స్వామివారు పెళ్ళికుదిరిన ఆనందంతో తన వెంటవున్న బృందంతో రంగులుజల్లుకొని ఉత్సవం జరుపుకుంటారు .ఈ ఉత్సవాన్ని వైదికులు డోలోత్సవం వసంతోత్సవం చువర్ణోత్సవం కార్యక్రమాన్ని వొకరిపై వొకరు రంగులు జల్లుకుంటూ వైదికులు ఇతర దేవస్థాన సిబ్బంది ఆనందోత్సాహాలతో ఎంతో సంబరంగా జరుపుకున్నారు .

అనంతరం గ్రామ తిరువీధిలో భక్తులకు దర్శనభాగ్యం కల్పించి మరల మెట్లమార్గం గుండా సింహగిరికిచేరుకున్నారు .ఈ కార్యక్రమంలో భారీ ఎత్తునభక్తులు హాజరై స్వామివారికి ఫల పుష్పాలు సమర్పించారు .

# పెద్దాయనా ఆశీర్వదించు..

## రాజకీయ కురువృద్ధుడు సనపలకు గంటా అభివాదం



మాధవధార : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు కీ.శే. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు అభిమానిగా పార్టీ స్థాపించిన నాటినుండి ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా పార్టీలో పని చేస్తూ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ మహా విశాఖ నగరానికి మూడు దఫాలుగా కార్పొరేటర్‌గా ఎన్నికై, ఫ్లోర్ లీడర్‌గా, నగర ఉపాధ్యక్షునిగా బాధ్యతలు నెరవేర్చిన రాజకీయ కురువృద్ధుడు, పార్టీలో అధినేత సహా అందరితోనూ 'పెద్దాయన' అని ఆప్యాయతగా అభినందించబడుతున్న సనపల సీతారామాంజనేయులు ఉత్తర నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి మంత్రి గంటా శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా, సెంటిమెంట్‌గా 39వ వార్డు నుంచి తన నామినేషన్‌కు బయలు దేరి వెళ్లారు. ఈ ర్యాలీలో ఉత్తర నియోజకవర్గ టీడీపీకి కంచుకోటయిన 39వ వార్డులో సనపల సీతారామాంజనేయులు తన అనుచర గణంతో ఈ నామినేషన్‌కు బయలుదేరి వెళ్లారు

## ఎమ్మెల్సీ ఎలక్షన్‌కు సర్వం సిద్ధం

యు: కొత్తపల్లి : స్థానిక తహాశిల్దార్ కార్యాలయం , ఎంపీడీవో కార్యాలయాల్లో శుక్రవారం జరగబోవు ఎమ్మెల్సీ ఎలక్షన్ కు సర్వం సిద్ధం చేసినట్లు ప్రొసిడింగ్ ఆఫీసర్ కె.వి.వి.సత్యనారాయణ తెలియ జేసారు . మండలంలో మొత్తం 1536 మంది ఓటర్లు ఉన్నారని వీరు ఓటు వేసేందుకు వచ్చేటప్పుడు ఆధార్ కార్డ్ , రేషన్ కార్డ్ , పాస్పోర్ట్, బ్యాంకు పాస్ బుక్ , డ్రైవింగ్ లైసెన్స్ వంటి గుర్తింపు కలిగిన వాటిని తీసుకురావాలని ఆయన తెలియజేశారు . ఈ ఎన్నికల్లో పాల్గొనే అధికారులు పిఓ జి . శ్రీనివాస్ , ఏపీఓ లు వీ . చలమయ్య, రాజకుమారి , మరియు పోలీస్ సిబ్బంది పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు .

### ప్రచారంలో జోరుగా కాకినాడ వైసిపి ఎంపి అభ్యర్థి : గీత

యు :కొత్తపల్లి : గురువారం కాకినాడ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంగా గీత కొత్తపల్లి మండలంలో ఇసుకపల్లి నాగులాపలి గ్రామాలలో ప్రచారం నిర్వహించారు గతంలో పిఠాపురం నియోజకవర్గ ఎమ్మెల్యేగా తను చేసిన అభివృద్ధికి ప్రజలు గుర్తుపెట్టుకుని గీతకు అంగరంగ వైభవంగా రెండు గ్రామాల ప్రజలు ఆహ్వానం పలికారు అభివృద్ధిని గుర్తుపెట్టుకుని ప్రజలు స్వచ్ఛందంగా గీతపై అభిమానంతో కొందరు పార్టీపై అభిమానంతో కొందరు వలసలు మరికొందరు బారినుండి అతి భారీగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది దీనిపై కాకినాడ పార్లమెంట్ అభ్యర్థి గీత మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి విజయకేతనం ఎగరవేయడం ఖాయమని జగనన్న ముఖ్యమంత్రి అవ్వడం తథ్యమని తెలిపారు.

## గోసంరక్షణ ట్రస్ట్‌కు భక్తుల విరాళం



అన్నవరంః రత్నాద్రివాసుడైన సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న గోసంరక్షణా ట్రస్ట్ కు మరియు దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే అన్న ప్రసాద పథకాలకు కాకినాడకు చెందిన భక్తులు జి. శ్రీదేవి దంపతులు వారి కుటుంబ సభ్యుల పేరుమీద గోసంరక్షణ ట్రస్ట్ కు ఒక లక్షా వెయ్యినూట పదహారు రూపాయలు, మరియు అన్న ప్రసాద పథకానికి ఒక లక్షా వెయ్యినూట పదహారు రూపాయలు చొప్పున స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చెక్కులను విరాళాలుగా దేవస్థానం పి.ఆర్.ఓ తులా రాముడు కు అందజేశారు.

## వైభవంగా స్వామి వారి చక్రస్నాన మహోత్సవం



రావులపాలెం : రావులపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ అలివేలు మంగా పద్మావతి ఆండాళ్ సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దశమ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా తిరుచ్చివాహనోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. గురువారం ఆలయ ప్రధాన ఖండవల్లి రాజేశ్వర ప్రసాదా చార్యులు, వాడపల్లి కమలనాద్ ఆచార్యులు బ్రహ్మత్వంలో స్వామి వార్కి మహా శాంతి హెూమం, మహా పూర్ణాహుతి నిర్వహించి అనంతరం స్వామి వారి తిరుచ్చి వాహనోత్సవం (చక్రస్నానం) నిర్వహించారు. గోవింద మాలదారుల గోవింద నామస్మరణతో మేళతాళాలతో, కోలాటాల నడుమ స్వామి వార్ని పెద్ద కాలువ వద్దకు తీసుకువెళ్ళి శాస్త్రోక్తముగా ఆలయ సాంప్రదాయంలో వైష్ణవాచారం ప్రకారం చక్రస్నాన మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ మహెూత్సవాన్ని తిలకించడానికి అశేషంగా భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భముగా అర్చకులు మాట్లాడుతూ స్వామి వారి చక్రస్నానం చూసి నంతనే సర్వపాప పరిహారమై శరీర ఆరోగ్య తేజస్సు, జ్ఞానాభివృద్ధి కల్గునని తెలిపారు. నేటి రాత్రి 7 గంటలకు అవేర్‌నెస్ అసోసియేషన్ ఫర్ దియేటర్ ఆర్ట్స్ మ్యూజిక్ హైదరాబాద్ వారిచే శ్రీ లక్ష్మి నృశింహ స్వామి కళ్యాణం అనే పౌరాణిక నాటకం, అలాగే శనివారం రాత్రి శ్రీకృష్ణ తులాభారం పౌరాణిక నాటక ప్రదర్శనలు కలవని ఈ నాటికలను ప్రతి ఒక్కరు చూడాలని గొలుగూరి వెంకటరెడ్డి (విక్టరి) తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పడాల పెద వెంకటరెడ్డి, ఆలయ సిబ్బంది, ఆలయ అర్చకులు, గోవింద మాలధారులు, వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## వనదుర్గ ఆలయంలో ఘనంగా ప్రత్యంగిరా హోమం



అన్నవరం: తూర్పుగోదావరి జిల్లాలోని అన్నవరం గ్రామంలో రత్నాద్రివాసుడైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి సందర్భంగా క్షేత్ర రక్షకు రాలైన వనదుర్గ ఆలయంలో ఘనంగా ప్రత్యంగిరా హోమం నిర్వహించారు.దుష్ట శక్తుల నుండి రక్షించేది శత్రువుల బాధల నుండి రక్షణ కొరకు సకల కార్యాలయందు విజయం చేకూర్చ డానికి నిర్వహించే ప్రత్యంగిరా దేవత హోమాన్ని లోక శ్రేయస్సు కొరకు సర్వజనహితం కొరకు దేవస్థానంలో ఘనంగా ప్రత్యంగిరా హోమం నిర్వ హించారు. ముందుగా విఘ్నేశ్వర పూజ చేసి ప్రత్యంగిరా దేవతా వేదమంత్రాలను పారాయణ చేస్తూ హోమాన్ని చేశారు. అనంతరం వేద మంత్రోచ్చారణలు మంగళ వాయిద్యాల నడుమ సుగంధ భరిత ద్రవ్యాలకు షోడశోపచార పూజలు చేసి మహా పూర్ణాహుతి సమర్పించారు. ప్రధాన అర్చకులు కొండవీటి సత్యనారాయణ ,పురోహితులు పాలంకి చిన పట్టాభిరామమూర్తి, కొంపెల్ల నారాయణమూర్తి, చెళ్ళపిళ్ల ప్రసాద్ శర్మ, తదితరుల వైదిక బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సహాయ కమీషనర్ ఈరంకి జగన్నాధరావు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని యజ్ఞహోతృనకు ప్రదక్షిణ నమస్కారాలు చేసి ప్రసాద వితరణగావించారు

# నేడు పీలా నామినేషన్

అనకాపల్లి : శుక్రవారం ఉదయం పది గంటలకు సుంకరమెట్ట జంక్షన్ నుండి ర్యాలీగా బయలుదేరి ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ వేయనున్నట్లు టిడిపి పార్టీ అనకాపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి పీలా గోవిందసత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, మహిళలు, నాయకులు, బాలకృష్ణ , ఎన్టీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చి తనను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు.

# అనకాపల్లి వైసీపీ గూటికి వలసల వెల్లువ



అనకాపల్లి : అనకాపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీలోకి వలసల వెల్లువ ప్రారంభమైంది. అపార్టీ నాయకులు దాడి రత్నాకర్, దాడి వీరబద్రరావు, అసెంబ్లీ అబ్యర్ది గుడివాడ అమర్‌నాధ్, పార్లమెంట్ అబ్యర్ది సత్యవతి ఆద్వర్యంలో గురువారం పెద్ద ఎత్తున పలువురు కౌన్సిలర్ల్ సర్పంచ్‌లు వార్డు మెంబర్లు కార్యకర్తలు పార్టీలో చేరారు. మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పలకారాము, బొడ్డేడ అప్పారావు, దాడి నారాయణరావు, సుంకరి బాలకృష్ణ, మడగల శ్రీను, నడిపల్లి మధు, ఆ పార్టీ తీర్దం పుచ్చుకున్నారు. రింగ్ రోడ్‌లో పార్టీ కార్యాలయంలో వీరందరికి దాడి వీరబద్రరావు కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎల్లపు చంద్రమోహన్, గవరపాలెం గౌరీ పరమేశ్వరుల ఉత్సవ కమిటీ చైర్మన్ కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు, తదితరులు అదే రోజు వారి వారి ప్రాంతాలలో కండువా కప్పుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకుంటున్నారు. మంచిరోజులు కావడంతో సుమారు ఐదు వందల మందికి పైగా గురువారం నాటి కార్యక్రమాలలో వైసీపీ తీర్దం పుచ్చుకునేందుకు పోటీ పడ్డారు.

# గీతం'వర్సిటీ నుంచి 2200 మందికి ఉద్యోగాలు

## గీతంలో విద్యార్థుల విజయోత్సవం



సాగర్‌నగర్ : దేశంలోని ప్రముఖ డీమ్డ్ విశ్వవిద్యాలయాలలో ఒకటిగా పేరొందిన గీతం విశ్వవిద్యాలయం నుంచి ఈ ఏడాది రికార్డు స్థాయిలో 2200 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారు. దాదాపు 150 కి పైగా ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు గీతం ప్రాంగణాలలో నిర్వహించిన నియామకాల ద్వారా ఈ ఘనతను సాధించినట్లు విశ్వవిద్యాలయం బుధవారం నిర్వహించిన ఎఛీవర్స్ డే విజయోత్సవ సభలో ఇన్ ఛార్జి వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ ప్రకటించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చొరవతో ఏర్పాటైన పలు అంతర్జాతీయ సంస్థలు గీతంలో ప్రాంగణ నియామకాలను నిర్వహించి 100 మందికి పైగా విద్యార్థులను ఎంపిక చేసుకున్నాయని తెలిపారు.కొత్త అవకాశాలు కల్పిస్తున్నందుకు గాను ప్రభుత్వానికి ధన్యవాధాలు తెలిపారు.తెలుగు రాష్ట్రాలలో అత్యధిక సంఖ్యలో విద్యార్థులను ఉద్యోగస్తులుగా ఏటా అందిస్తున్న ఘనత గీతం విశ్వవిద్యాలయందేనని పేర్కొన్నారు.ఉన్నత విద్యా రంగంలో అత్యున్నత ప్రమాణాలు పాటిస్తున్నందుకు గాను యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 'అటానమీ' (స్వయం ప్రతిపత్తి) హోదాను కల్పించిందని అలాగే కేటగిరి '1' విద్యా సంస్థగా గుర్తింపు ఇచ్చిందని ఇన్ ఛార్జి వైస్-ఛాన్సలర్ వెల్లడించారు.

ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు గీతం విద్యా సంస్థల ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.రామకృష్ణారావు ప్రశంసా పత్రాలను అందజేశారు. గీతం విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలను అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దుతున్నామని, విద్యార్థులను దేశం గర్వించే మానవ వనరులుగా తీర్చిదిద్దటం తమ లక్ష్యమని ఆయన ప్రకటించారు.

గీతం ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ ఎమ్.గంగాధరరావు మాట్లాడుతూ విద్యార్థులు ఉద్యోగుల సాధనతో పాటు దేశం గర్వించదగ్గ పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని సూచించారు. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో పాటు మేనేజ్‌మెంట్ నిపుణతను జోడించి కొత్త పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలన్నారు.గీతంలో చేరిన ప్రతి విద్యార్థి ఉద్యోగాన్ని సాధించేలా కృషి చేస్తామన్నారు.

గీతం సంయుక్త కార్యదర్శి ఎమ్.భరద్వాజ్ మాట్లాడుతూ అధిక వేతనం లభించే కంపెనీలపై దృష్టి కంటే నైపుణ్యాన్ని పెంచుకునేందుకు అనువుగా ఉండే సంస్థలను ఎంపిక చేసుకోవాలని తద్వారా ఎలాంటి కార్పోరేట్ వాతావరణంలో అయినా పని చేయుగల సామర్థ్యం లభిస్తుందని సూచించారు.

కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ, ప్రిన్సిపాల్స్ ప్రొఫెసర్ ఎస్.గణపతి, ప్రొఫెసర్ శరత్ చంద్రబాబు,ప్రొఫెసర్ మోహన్, ప్రొఫెసర్ షీలా, ప్లేస్‌మెంట్ అధికారులు కెప్టెన్ గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాలు సాధించిన వారిలో ఇంజనీరింగ్ నుంచి అత్యధికంగా రూ.12.45 లక్షల వార్శికవేతనం ఇద్దరు విద్యార్థులకు లభించగా ఎంబిఏ ఆఖరి సంవత్సరం చదువుతున్న నలుగురు విద్యార్థులకు రూ 12.10 లక్షల వేతనం లభించింది. ఇంజనీరింగ్‌తో పాటు అంతర్జాతీయ వాణిజ్యం, ఎంబిఎ, బిబిఎమ్, ఫార్మశీ, ఎమ్మెస్సీ కోర్సులను అభ్యసిస్తున్న గీతం విద్యార్థులు ఆఖరి సంవత్సరం పూర్తి కాక ముందే ప్రాంగణ నియామక పత్రాలను అందుకోవడం విశేషం.

ప్రాంగణ నియామక పత్రాలను అందుకున్న విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ సందర్భంగా తమ స్పందనను తెలియజేశారు.

**1. రెనో ఫ్రాన్సిస్ :సి.ఎస్.ఇ ఆఖరి సంవత్సరం**



గీతం గూర్చి విని కేరళా నుంచి వచ్చి కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్‌లో చేరాను. ఇక్కడ కోర్సులతో పాటు కంప్యూటర్ లేబ్‌లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయడం, నూతన టెక్నాలజీపై అవగాహన కల్గించడం వంటివి ఉపయోగపడ్డాయి. డ్రీమ్ కంపెనీ మైక్రోసాఫ్ట్‌లో ఏడాదికి 10.23 లక్షల రూపాయల వేతనంతో ఉద్యోగం లభించింది.

**2 బి.భార్గవ్ : ఇ.సి.ఇ అఖరి సంవత్సరం**



గీతంలో ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ ఆఖరి సంవత్సరం చదువుతున్న నాకు ఫెడరల్ బ్యాంక్‌లో రూ. 9 లక్షల రూపాయల వార్షిక వేతనంతో ఉద్యోగం లభించడంతో ఆనంధంగా ఉంది. ఇంజనీరింగ్‌లో మొదటి ఏడాది నుంచే ప్రణాళికయుతంగా శిక్షణ ఇవ్వడం ఉపయోగపడింది.

**3 జి.సౌమ్య ఇంజనీరింగ్ ఆఖరి సంవత్సరం**



గీతంలో చేరాలన్నది నా చిన్ననాటి కల. అలాంటిది గీతంలో చేరి స్టేట్‌స్ట్రీట్ వంటి అమెరికన్ కంపెనీలో

ఉద్యోగంతో నాకల ను నిజం చేసుకున్నాను.రూ.5 లక్షల వార్శిక వేతనంతో పలు దశలలో ఇంటర్వ్యూలను ఎదుర్కొని ఈ విజయం సాధించాను.

**4. కిరణ్ గోస్వామి సి.ఎస్.ఇ ఆఖరి సంవత్సరం**



టి.సి.ఎస్ సంస్థ జాతీయ స్థాయిలో నిర్వహించిన టి.సి.ఎస్ నింజా పరీక్షలో విజయం సాధించి రూ. 3.5 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగం సాధించటం గర్వంగా ఉంది.సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా స్థిరపడాలనుకుంటున్నాను.గీతంలో ప్లేస్ మెంట్ శిక్షణ నావిజయానికి కారణం.

**5.బి.వి.ఎస్.సూర్యతేజ : మెకానికల్ ఆఖరి సంవత్సరం**



ప్రఖ్యాత ఫియట్ కంపెనీలో ఉద్యోగం సాధించటం ఎంతో ఆత్మ విశ్వాసాన్ని పెంచింది.గీతంలో ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ విభాగం ఇస్తున్న శిక్షణ, నూతన అంశాలపై జరిగే వర్క్‌షాప్‌లు ఎంతో ఉపయోగపడ్డాయి.

## అంతర్ కళాశాలల బాస్కెట్ బాల్ విజేత గీతం

సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేధికగా గత మూడు రెండు రోజులుగా జరుగుతున్న ఉత్తరాంధ్రా అంతరఒ కళాశాలల బాస్కెట్‌బాల్ పోటీలలో గీతం జట్టు విజేతగా నిలిచి ట్రోఫీని అందుకుంది. పోటీలలో లెండి ఇంజనీరింగ్ కళాశాలపై 34-16 స్కోరుతో, రాజాం జిఎమ్ఆర్ ఐటి పై 38-19 స్కోర్‌తో విజయం సాధించి సెమీఫైనల్స్‌లో ఎమ్‌విజిఆర్ ఇంజనీరింగ్ కళాశాలపై 28-24 స్కోర్‌తో విజయం సాధించింది.

ఫైనల్స్‌లో బుల్లయ్య కళాశాలపై 46-43 స్కోర్ తో విజయం సాధించి టైటిల్‌ను అందుకుంది.విజేతలను గీతం రిజిస్ట్రార్ ప్రొపెసర్ కె.వి.జి.డి.బాలాజీ, స్పోర్ట్సు బోర్డు కార్యదర్శి డాక్టర్ కె.రామకృష్ణరావు గరువారం జరిగిన కార్యక్రమంలో విజేతలను అభినందించారు.

# గాజువాకలో నామినేషన్ దాఖలు చేసిన పవన్, పల్లా

**- పోటాపోటీ నినాదాలతో హోరెత్తిన గాజువాక - కార్యకర్తలను నియంత్రించటంలో పోలీసులు విఫలం**

**- మీడియాపై పోలీసుల దాడి - పలువురు పాత్రికేయులకు గాయాలు**



విశాఖ దక్షిణ నియోజకవర్గం జైల్ రోడ్డులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్. చిత్రంలో ఎంపీ అభ్యర్థి జె.డి. లక్ష్మినారాయణ, దక్షిణ అభ్యర్థి గంపల గిరిధర్, ఉత్తర అభ్యర్థి పసుపులేటి ఉషాకిరణ్ మరియు నగర ముఖ్య నాయకులు

గాజువాక:ఎన్నికల రణరంగానికి కాలం సమీపిస్తున్న వేళ గాజువాక నియోజకర్గంలో గురువారం నామినేషన్ల పర్వం ప్రారంభమయింది. ఒకే రోజు జనసేన, టిడిపి అభ్యర్థులు నామినేషన్లు వేసేందుకు ముహూర్తం ఖరారు చేయటంతో గాజువాక ప్రాంతమంతా సందడి నెలకొంది. స్థానిక టిడిపి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు తమ పార్టీ కార్యకర్తలు, అభిమానులతో ర్యాలీగా వచ్చి గాజువాక జోనల్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి తమ నామినేషన్ పత్రాన్ని అందజేశారు. అదే సమయంలో జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కూడా అభిమానులు, కార్యకర్తల ఆనందోత్సాహాల మధ్య భారీ ర్యాలీతో జోనల్ కార్యాలయానికి చేరుకుని తన నామినేషన్‌ను సమర్పించిన అనంతరం గాజువాకలోని లంకావారి మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ గాజువాక నియోజకవర్గాన్ని ఒక మినీ భారతదేశమని అభివర్ణిస్తూ అటువంటి నియోజక వర్గం నుండి తాను పోటి చేయడం గర్వంగా ఉందని అన్నారు. విశాఖ నగరం అంటే తనకు ఎంతో అభిమానమని, తన సినీ జీవితం ఇక్కడనుంచే ప్రారంభమయ్యిందని పేర్కొన్న పవన్ విశాఖ ప్రజలకు తాను ఎల్లప్పుడు అండగ ఉంటానని హామీ ఇచ్చారు. సినీరంగంలో తొలి అడుగులు వేసి ఇంతటి అభిమాన సంద్రాన్ని సంపాదించుకున్న విశాఖ నగరం నుండి శాసనసభ్యునిగా గెలిచి రాజకీయరంగంలో కూడా విజయం సాధించి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తానని ఆయన ఆశాబావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని అన్ని పార్టీలు ఒక్కటైనా జనసేన పార్టీ విజయాన్ని అడ్డుకోవడం ఎవ్వరివల్ల కాదని రానున్న ఎన్నికలలో జనసేన విజయం తధ్యమని అన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి టిక్కెట్లు ఆశించి బంగపడినప్పటికీ పార్టీపై అభిమానంతో పార్టీ గెలుపునకు కృషి చేస్తున్న పలువురు నాయకులను ఆయన పేరుపేరున అభినందించారు.ఉత్తర నియోజకవర్గం నుంచి టికెట్ ఆశించి పొందలేకపోయిన డాక్టర్. బొడ్డేపల్లి రఘుకు ఎమ్మెల్సీ స్థానం కేటాయించనున్నట్లు పవన్ సభాముఖంగా ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సమయంలో పవన్ వెంట విశాఖ ఎం.పి అభ్యర్థి మాజీ ఐఎఎస్ జెడి లక్ష్మీనారాయణ,జనసేన పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

### ఏర్పాట్లలో పోలీసుల విఫలం..

ఎన్నికల నియమావళి ప్రకారం రిటర్నింగ్ కార్యాలయానికి వందమీటర్ల దూరంలో కార్యకర్తలను నిలుపుదల చేయాల్సిన పోలీసులు విఫలమయ్యారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.ఒకేసమయంలో రెండుపార్టీల అభ్యర్థులు నామినేషన్లు వేసేందుకు రావటం అందులోనూ స్వయానా జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ వస్తున్నారన్న ముందస్తు సమాచారం ఉన్నప్పటికీ నిలుపుదల కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేయటంలో స్థానిక పోలీసు అధికారులు పూర్తిగా విఫలం చెందారని రిటర్నింగ్ కార్యాలయానికి వందమీటర్ల దూరంలో ప్రజలు, కార్యకర్తలను నిలుపుదల చేయాల్సిన పోలీసులు ఆ దిశగా చర్యలు చేపట్టకపోవటం సహా కార్యాలయం వద్దకు చేరుకున్న టీడీపీ శ్రేణులు జనసేన కార్యకర్తలకు వ్యతిరేకంగా చేస్తున్న నినాదాలను నిలుపుదల చేసే ప్రయత్నం చేయకపోగా జనసేన కార్యకర్తలపై లాఠీలు జులిపించటంతో పోలీసులు టిడిపి నేతలకు మద్దతుగా వ్యవహరించారని జనసేన శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి.ఇరువర్గాల పోటాపోటీ నినాదాలతో పరిస్థితి కొంతమేర ఉద్రిక్తంగా మారి టిడిపి జనసేన కార్యకర్తలు జోనల్ కార్యాలయంలోనికి చొచ్చుకువెళ్లే ప్రయత్నం చేశారు.కనీసం మీడియాకు కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేయకపోగా లాఠీలకు పనిచెప్పిన పోలీసులను చిత్రీకరించేందుకు యత్నించిన మీడియా ప్రతినిధులపై దాడికి పాల్పడగా కొందరు మీడియా ప్రతినిధులు సహా పవన్ వ్యక్తిగత భద్రతాసిబ్బంది కూడా గాయాలపాలయ్యారు.కేవలం నామినేషన్ల ప్రక్రియను సజావుగా జరిగేలా భద్రతను కట్టుదిట్టం చేయలేని పోలీసులు ఎన్నికలలో ఏవిధమైన చర్యలతో ముందుకు వెళతారోనన్న ప్రశ్నలు అందరిలోనూ మెదులుతున్నాయి.అయితే ఆ ప్రశ్నలన్నటింటికీ సమాధానం చెప్పాల్సింది మాత్రం సంబంధిత పోలీసు ఉన్నతాధికారులే..!

# ధర్మాన నామినేషన్‌తో జనసంద్రమైన నరసన్నపేట

## టెక్కలిలో తిలక్ విజయం ఖాయం





నరసన్నపేట : శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నియోజకవర్గంలో వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్ గురువారం కుటుంబ సభ్యులతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. ఈ నామినేషన్‌కు కృష్ణదాస్‌కు మద్దతుగా నియోజకవర్గం మొత్తం నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

ధర్మాన వీరి రాకతో నరసన్నపేటలో జనసంద్రాన్ని తలపించే విధంగా ప్రజలు హాజరై కృష్ణదాస్‌కు జేజేలు పలికారు. టెక్కలిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పేడాడ తిలక్ నామినేషన్ దాఖలు చేశారు.

ఈ కార్యక్రమంలో తిలక్‌కు మద్దతుగా కేంద్ర మాజీ మంత్రి, శ్రీకాకుళం జిల్లా వైఎస్ఆర్ సీపీ అధ్యక్షురాలు కిల్లి కృపారాణి హాజరై నామినేషన్‌ను పర్యవేక్షించారు.



నరసన్నపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ధర్మాన కృష్ణదాస్‌కు మద్దతుగా తెలగవలస పంచాయితీ దాసరివానిపేట (కానుకుర్తివానిపేట) గ్రామం నుండి కోఆపరేటివ్ వైస్ ప్రెసిడెంట్ కింతలి చలపతిరావు, పంచాయితీ ప్రెసిడెంట్ అభ్యర్థి కింతలి లక్ష్మణదాస్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున గ్రామస్తులు, గ్రామ పెద్దలు, తరలివెళ్లి కృష్ణదాస్‌కు తమ మద్దతు పలికారు

# అట్టహాసంగా నామినేషన్ల పర్వం

పార్టీల కార్యకర్తల సందడి.. జనసమీకరణలో పోటాపోటీ.. గెలుపుపై ఎవరి ధీమా వారిదే.. మద్దతుగా తరలి వచ్చిన కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు, వార్డు అధ్యక్షులు, అభిమానులు.. ప్రముఖ ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు.. నగరమంతా వివిధ పార్టీల జెండా రెపరెపలు.. ఓపక్కన హెూళీ వేడుకలు.. మరోపక్క వివిధ పార్టీల రంగుల పతాకాలతో వర్ణశోభాయమానంగా నగరం.. భారీగా బైక్ ర్యాలీలు.. నాయకులకు మహిళల మంగళహారతులు..







విశాఖ సిటీ: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గురువారం నగరంలో నామినేషన్ల పర్వం అట్టహాసంగా జరిగింది. ప్రధాన పార్టీల్లో ముఖ్య భూమిక పోషిస్తున్న నాయకులు జనసేన అధినేత పవన్ కళ్యాణ్, గంటా శ్రీనివాసరావు, కే కే రాజు, వాసుపల్లి గణేష్ కుమార్, మళ్ల విజయప్రసాద్, శ్రీభరత్ తదితరులు తమ నామినేషన్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు దాఖలు చేశారు. ఎన్నికల్లో గెలుపుపై ఎవరి ధీమా వారిదే అన్నట్టుగా జనసందోహం, కార్యకర్తల సందడి మధ్య గెలుపే లక్ష్యంతో అభ్యర్థులు ప్రచారం మొదలుపెట్టారు. ఎన్నికలకు మరో 20 రోజులు ఉండటంతో ప్రచారాన్ని ముమ్మరం చేశారు. నామినేషన్ల రోజున ఎవరి సత్తా ఏంటో చూపించే ప్రయత్నాలు చేశారనే చెప్పాలి. అందుకు తగ్గట్టుగానే వార్డుల నుంచి జనాన్ని నామినేషన్లు వేసిన కార్యాలయాలకు తరలించారు. కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు, వార్డు అధ్యక్షులు, అభిమానులు తమ నేతలకు మద్దతుగా ఆటోలు, కార్లు, బైక్లపై పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. టీడీపీ, వైసీపీ, జనసేన జెండాలతో నగరమంతా వర్ణశోభితంగా మారింది. అభిమానుల కోలాహలం మధ్య నినాదాలు మారుమోగాయి. నామినేషన్ల ప్రక్రియకు పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, గొడవలు జరగకుండా పర్యవేక్షించారు.





ఉత్తర నియోజకవర్గ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన అనంతరం కేకే రాజుకు అభినందనలు తెలియజేస్తున్న కేకే రాజు మిత్రబృందం



## విజయోస్తు..

### అభ్యర్థులకు శ్రీచరణుల దీవెనలు..



విశాఖ శ్రీ శారదా పీఠంలో రాజశ్యామలా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం శ్రీచరణుల ఆశీస్సులు పొందుతున్న విశాఖ వైకాపా ఎంపీ అభ్యర్థి ఎంవివి సత్యనారాయణ , ఉత్తర నియోజకవర్గ అభ్యర్థి కేకే రాజు.





వైకాపా చోడవరం నియోజకవర్గ పరిశీలకునిగా

## చొక్కాకుల నియామకం

అమరావతిః వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ప్రస్తుత రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావును చోడవరం నియోజకవర్గ ఎన్నికల పరిశీలకునిగా నియమిస్తూ వైకాపా కేంద్ర కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ చేశారు. చొక్కాకుల వెంకటరావుకు విశాఖ రూరల్పై మంచి పట్టు ఉండడంతో పాటు గతంలో రూరల్ అధ్యక్షునిగా పని చేసి పార్టీ అభివృద్ధికి విశేషమైన కృషి చేశారు. స్వతహాగా చొక్కాకులకు చోడవరం నియోజకవర్గంలోని పలు గ్రామాలలో మంచి పట్టు ఉండడంతో ఈ ఎన్నికలకు చొక్కాకుల సహాయ సహకారాలు మరింత ఉపయోగపడతాయి.



## నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి : డాక్టర్సత్యవతి

అనకాపల్లి : అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం వైఎస్సార్ సిపి అభ్యర్థిగా శుక్రవారం మధ్యాహ్నం 3గంటలకు విశాఖ కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ వేయనున్నట్లు వైఎస్సార్ సిపి పార్లమెంటరీ అభ్యర్థి డాక్టర్ సత్యవతి అన్నారు. గురువారం ఉదయం ఆమె స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 11గంటలకు అనకాపల్లి ఆర్టీసి కాంప్లెక్స్ ఎదురుగా గల వివేకానంద ఛారిటబుల్ ట్రస్టు హాలు పార్లమెంట్ కార్యాలయం నుండి ఏడు నియోజకవర్గాలకు చెందిన వైఎస్సార్ సిపి అసెంబ్లీ అభ్యర్థులు, పార్టీ ముఖ్యనేతలతో కలిసి ర్యాలీగా విశాఖకు బయలుదేరనున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున వైఎస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, అభిమానులు, పెద్దఎత్తున తరలి వచ్చి నామినేషన్కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ సత్యవతి కోరారు.




## పడవ మునిగి 40 మంది మృతి

బాగ్దాద్: ఇరాక్లోని మోసుల్ సమీపంలో టైగ్రిస్ నదిలో ఘోర పడవ ప్రమాదం చోటు చేసుకుంది. కుర్దిష్ నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పరిమితికి మించి ఎక్కువ మంది ఆ పడవలో ప్రయాణించారని అక్కడి అధికారులు తెలిపారు. దీంతో పడవ ఒక్కసారిగా మునిగిపోయిందని దానిలో ఉన్న దాదాపు 40 మంది మృతి చెందారని సివిల్ డిఫెన్స్ అధికారి కల్నల్ హుస్సామ్ ఖలీల్ వెల్లడించారు. నూతన సంవత్సరం కావడం, వసంత రుతువు ప్రవేశిస్తుండటంతో వారు నవ్రోజ్ అనే పండుగను జరుపుకొంటారని తెలిపారు. మృతుల్లో ఎక్కువ మంది మహిళలు, పిల్లలు ఉన్నారన్నారు. మృతదేహాల కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు చెప్పారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com